


చిత్రం.. భళారే విచిత్రం!

- కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపేది చిత్రం..
- ఎన్నో విలువైన రూపాలు, జ్ఞాపకాలను ఇప్పటికీ, ఎప్పటికీ కళ్ల ముందు ఉంచేదే ఫొటో..
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

...సెంటర్ స్ప్రెడ్‌లో

ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



నిజామాబాద్

20 శనివారం 19 ఆగస్టు 2017



తగ్గని బ్యాగు భారం!


- ఉభయ జిల్లాల్లో నేటికీ బండెడు పుస్తకాలతోనే బడికి వెళ్తున్న విద్యార్థులు
- ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న విద్యాసంస్థలు
- ఏ ఒక్క పాఠశాలలోనూ అమలు కాని నిబంధనలు
- జీవో 22ను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ స్కూళ్లు
- విద్యార్థుల బ్యాగుల బరువును తగ్గించని పరిస్థితి
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- భారాన్ని తగ్గించాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు



కామారెడ్డిలో పెద్ద పెద్ద బ్యాగులతో స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులు

విద్యార్థుల బ్యాగు భారం నేటికీ తగ్గడం లేదు. పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిత్యం తీసుకెళ్లే పుస్తకాల సంఖ్యను తగ్గించాలని నెల రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 22ను ప్రత్యేకంగా జారీ చేసినా విద్యాసంస్థలు మాత్రం పట్టించుకోవడం లేదు. నిజామాబాద్, కామారెడ్డి రెండు జిల్లాల్లోనూ ఈ నిబంధన అమలు కావడంలేదు. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నాయి. ముందుగా పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పుస్తకాల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం సూచించినప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థులు నిత్యం బండెడు బరువును మోసుకుంటూనే బడికి వెళ్లి వస్తున్నారు. ఇప్పటికైనా విద్యా సంస్థలు స్పందించి బ్యాగుల భారం నుంచి తమ పిల్లలకు విముక్తి కలిగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. మరి ఇకనైనా విద్యా సంస్థల యాజమాన్యాలు మారుతాయో? లేదో? వేచి చూడాల్సిందే..

8లో



పట్టా పరేషాన్!

7

తెలంగాణ ప్రభుత్వం

పట్టాదారు పాసు పుస్తకం

- పట్టాదారు పాసు పుస్తకాలు అందక రైతుల పరేషాన్
- బ్యాంకుల్లో కొత్త రుణాలకు అన్నదాతలు దూరం
- తొమ్మిది నెలలుగా తహసీల్ ఆఫీస్‌ల చుట్టూ చక్కర్లు
- కొత్తగా భూములు కొంటే ఇక అంతే సంగతులు!

రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. తొమ్మిది నెలల క్రితం నామమాత్రంగా కొంతమంది రైతులకు పంపిణీ చేసిన ప్రభుత్వం తాజాగా వాటి ఊసెత్తకపోవడంతో రైతులకు బ్యాంకుల్లో కొత్త రుణాలు అందడం లేదు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొత్త పట్టా పుస్తకాలు అందజేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

టాస్క్‌ఫోర్స్ తనిఖీలెక్కడ?

- జిల్లాలో నిలిచిన టాస్క్‌ఫోర్స్ తనిఖీలు
- కొన్ని రోజులు హడావిడి చేసి.. స్తబ్దుగా మారిన వైనం
- ల్యాబ్ రిపోర్ట్ రావడంలోనూ జాప్యం
- తనిఖీల నిలిపివేతపై రేకెత్తుతున్న అనుమానాలు
- జిల్లాలో బహిరంగంగా కొనసాగుతున్న వంట నూనె అమ్మకాలు

....వివరాలు 7లో



22న కాళేశ్వరం ప్రాజెక్టుపై..

ప్రజాభిప్రాయ సేకరణ

- జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహణ

7

- అధికారులు పూర్తి సమాచారంతో రావాలి : ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆదేశం
- బతుకమ్మ పండుగకు చీరల పంపిణీకి ఏర్పాట్లు
- జిల్లాలో 93 శాతం హరితహారం పూర్తి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రూ. 43.92 కోట్లతో మిషన్ భగీరథ

అంతర్గత పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం

● విజయ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ



రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ నల్లా నీరు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పథకం పూర్తయితే గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందులు ఉండవు. ప్రభుత్వం వేల కోట్ల వ్యయంతో ఇంట్రావిలేజ్ కింద అంతర్గత పైప్‌లైన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతోందని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయ్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: ఇంటింటికీ నల్లా నీరు అందించాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం నిర్వహణ పనులు ఆర్మూర్ డివిజన్‌లో ఏదశకు చేరుకున్నాయి?

డీఈ: ప్రస్తుతం ఆర్మూర్ డివిజన్‌లో అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం పూర్తి స్థాయికి చేరింది. గ్రామాల్లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, అంతర్గత పైప్ లైన్ నిర్మాణం పూర్తి అయింది. ఇంటింటికీ నల్లాలను బిగించి బాల్కొండ, ఆర్మూర్ మండలాల్లో ట్రయల్‌రన్ చేశాము. .

ఆంధ్రజ్యోతి: ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా డివిజన్‌లో ఏఏ పనులు చేపడుతున్నారు? మిషన్ భగీరథ నిర్వహణ పనుల కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డీఈ: ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంట్రా విలేజ్ క్రింద అంతర్గత మంచి నీటి పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నాము. అధికారుల పర్యవేక్షణ, గ్రామస్తుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నాము.

ఆంధ్రజ్యోతి: ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలకు ఇంట్రా విలేజ్ పథకం కింద ఎన్ని నిధులు మంజూరయ్యాయి?

డీఈ: ఆర్మూర్ మండలం 324 కిలో మీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం, నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, ఆర్మూర్ మండలంలో పైప్‌లైన్, 22 ట్యాంకుల నిర్మాణం కోసం రూ.2120.31 లక్షలు, నందిపేట్‌కు 25 ట్యాంకులు, రూ. 2297.33 లక్షలు, మాక్లూర్ 35 ట్యాంకులు, రూ. 28 కోట్లు, బాల్కొండ నియోజకవర్గంలో మోర్తాడ్‌కు 10 ట్యాంకులు, రూ.489.77 లక్షలు, ఏర్గట్లలో 5 ట్యాంకుల నిర్మాణం, రూ. 227.8 లక్షలు, భీమ్‌గల్‌లో 37 ట్యాంకుల నిర్మాణం అంతర్గత పైప్‌లైన్ కోసం రూ. 909.59 లక్షలు, కమ్మర్‌పల్లిలో 21 ట్యాంకులు, రూ. 647.73 లక్షలు, వేల్పూర్‌కు 10 ట్యాంకులకు రూ. 746.27 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. మండల కేంద్రానికి మొదటి విడత రూ. 51 కోట్లు, బాల్కొండ 210 కిలో మీటర్ల పొడవు అంతర్గత పైప్‌లైన్, 25 ట్యాంకుల నిర్మాణం కోసం రూ. 30 కోట్ల 21 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: ఈ పథకం కింద మొదట ఏఏ మండలాలను ఎంపిక చేశారు? నిర్మాణం పనులు ఏ దశకు చేరుకున్నాయి?

డీఈ: ప్రభుత్వ జీవో 351 ప్రకారం ఆర్మూర్, బాల్కొండ మండలాలను ఎంపిక చేశాం. ఆర్మూర్‌లో 22 ట్యాంకులకు, 16 పూర్తి కాగా, మరిన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. బాల్కొండలో 25 ట్యాంకులు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, 18 పూర్తి అయ్యాయి. ఇందులో 160 కిలో లీటర్లు, 60 కిలో లీటర్లు, 20 కిలో లీటర్ల ట్యాంకులు ఉన్నాయి. అయితే అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం పూర్తి అయి, నల్లాలను బిగించి ట్రయల్‌రన్ నిర్వహించాం.

ఆంధ్రజ్యోతి: ఎన్ని విడతలుగా మిషన్ భగీరథ అంతర్గత పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నారు? మొదటి విడతలో ఆర్మూర్, బాల్కొండకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి?

డీఈ: ప్రభుత్వం పథకం నిర్వహణ కోసం రెండు విడతలను ఎంపిక చేసి జీవోలు జారీ చేసింది. జీవో 351, జీవో 24 కాగా, 351 ప్రకారం మొదటి విడత బాల్కొండ, ఆర్మూర్ మండలాలను ఎంపిక చేయగా అంతర్గత పైప్ లైన్, ట్యాంకుల నిర్మాణం కోసం ఆర్మూర్‌కు రూ. 51 కోట్లు, బాల్కొండకు రూ. 22.72 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

ఆంధ్రజ్యోతి: పథకం నిర్వహణ కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు? ఇప్పటి వరకు ఎవరికైనా నోటీసులు అందించారా?

డీఈ:: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పథకంలో నిర్దేశిత గడువులోగా లక్ష్యం చేరుకుంటాం. అందుకు గ్రామస్థుల సహకారంతో పనులు చేపడుతున్నాం. ఇప్పటి వరకు నోటీసులు ఇవ్వలేదు. మేయిన్ గ్రిడ్ అగ్రిమెంట్ గడువుతో ఇంట్రావిలేజ్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం - బాల్కొండ

రైల్వే ఫ్లైఓవర్ కలేనా?



రైల్వేగేటు పడడంతో నిలిచిపోయిన వాహనాలు

బోధన్: బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో రైల్వేగేటు వద్ద రైలు వస్తే ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం రాజకీయ నేతలకు ఎన్నికల హామీగానే మారుతోంది. బోధన్‌లో ఫ్లైఓవర్ ఉట్టిమాటేనా అన్న అనుమానలు వ్యక్తమవుతున్నాయి. ఫ్లైఓవర్ నిర్మాణం భవిష్యత్‌లో కలేనా అన్న సందేహలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం, రాత్రివేళ నిజామాబాద్-బోధన్ రైలు వచ్చిదంటే రైల్వేగేటు పడగానే ప్రయాణికులు అరగంటపైనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బోధన్-బాన్సువాడకు ఈ మార్గం ప్రధాన మార్గం కావడంతో నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే ఈ మార్గంపై ఫ్లైఓవర్ నిర్మాణం తప్పనిసరి అయినప్పటికీ నిర్మాణంలో నేతలు చొరవ చూపడం లేదు. ఇందుకు తోడు అరకిలో మీటరు వ్యవధిలో మూడు రైల్వేస్టేషన్లు ఉండటంతో రైలు వచ్చిదంటే తీవ్ర ఇబ్బందిరమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. శక్కర్‌నగర్‌కు రైలు చేరుకుందంటే అంబేద్కర్ చౌరస్తాలో రైల్వేగేటు వద్ద గేటు పడుతుంది. శక్కర్‌నగర్, గాంధీపార్కు, రాకాసిపేట మూడు రైల్వేస్టేషన్లు సమీపంలోనే ఉండటంతో రైలువచ్చిన వెళ్లినా అంబేద్కర్ చౌరస్తాలో రైల్వేగేటు పది నుంచి 20నిమిషాల పాటు పడుతుంది. అరగంట నుంచి గంటపాటు ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఇది నిత్యకృత్యమైంది.

నేతల హామీగానే నిలిచిపోతుందా?

అంబేద్కర్ చౌరస్తాలో రైల్వేగేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపడతామని గత పదేళ్లుగా వివిధ పార్టీల నేతలు ఎన్నికల సమయంలో చెప్పుకొస్తున్నారు. అధికారంలో ఉన్నవారిని ఇరకాటంలో పెట్టేందుకు ప్రతిపక్ష పార్టీలు తమను గెలిపిస్తే తాము అధికారంలోకి రాగానే రైల్వేగేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపడతామని ఎన్నికల హామీగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలు ముగిసి గెలవగానే ఫ్లైఓవర్ ఊసే కరువవుతుంది. ఇలాంటి మాటే గత మూడేళ్ల క్రితం ఎన్నికల సమయంలో తీవ్ర ప్రచారం జరిగింది. కానీ మూడేళ్ల కాలంగా ఫ్లైఓవర్ నిర్మాణం ఉట్టి మాటగానే ఉంది. అంబేద్కర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ మాట అటుంచి కనీసం ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపట్టలేదు. ఉదయం, సాయంత్రం, రాత్రివేళ రైలు వచ్చిదంటే పట్టణ ప్రజలతో పాటు బోధన్-బాన్సువాడ రహదారిపై రాకపోకలు సాగించే వారు నరకం చూడాల్సి వస్తుంది. రైలు వచ్చిందంటే అరగంట, రైలు పోతుందంటే ట్రాఫిక్ జామ్ కావడం వాహనాలు నిలిచిపోవడం రోజువారి ప్రక్రియగా మారి పోయింది.

ట్రాఫిక్‌జామ్‌తో ప్రజల అవస్థలు..

బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో రైల్వేగేటు వద్ద రైలు వచ్చిదంటే తీవ్ర ట్రాఫిక్‌జామ్ అవుతోంది. వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు,పదుల సంఖ్యలో భారీ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళ అటు పాఠశాలలు, ఇటు కళాశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైల్వేగేటు పడిందంటే అర గంట ఆగాల్సిందేనని పట్టణ ప్రజలు ఊసురుమంటున్నారు. ట్రాఫిక్‌జామ్ అయిన పోలీసులు చేపడుతున్న చర్యలు కూడా మొక్కు బడిగానేఉంటున్నాయి. గతంలో రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ నియంత్రణ మెరుగ్గా ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో పోలీసులు సైతం తమకేమీ పట్టనట్లుగా రైల్వేగేటు వద్ద తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్‌జామ్ పరిస్థితులు అటూ పట్టణప్రజలను, ఇటూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాల్సిఉంది. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఫ్లైఓవర్ నిర్మాణంపట్ల చొరవ చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఇన్‌చార్జ్ డీఆర్వోగా ఆర్డీవో వినోద్‌కుమార్

నిజామాబాద్ అర్బన్ : జిల్లా ఇన్‌చార్జ్ రెవెన్యూ అధికారిగా నిజామాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇన్‌చార్జి డీఆర్వోగా పనిచేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడి రమేష్ సెలవులో వెళ్లడంతో ఇన్‌చార్జి కలెక్టర్ నిజామాబాద్ ఆర్డీవోకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఐదు నెలలుగా రెగ్యూలర్ డీఆర్వో కరువు

2016 జూన్ 25న రెగ్యూలర్ డీఆర్వోగా పద్మాకర్ నియమితులైన తర్వాత ఏడాదిపాటు విధులు నిర్వహించారు. జిల్లాల విభజన తర్వాత పద్మాకర్ ఏప్రిల్17న జాయింట్ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లారు. అప్పటి నుంచి సుమారు 5 నెలలుగా పూర్తిస్థాయి డీఆర్వోను ప్రభుత్వం నియమించలేదు.

డీఆర్వో పోస్టుకే పరిమితమైన రమేష్

గత ఐదు నెలలక్రితం డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా జిల్లాకు వచ్చిన రమేష్ ఐదు నెలలుగా ఇన్‌చార్జి డీఆర్వోగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. డీఆర్వో పోస్టు అంటేనే కలెక్టర్ కార్యకలాపాలకే పరిమితం కావాల్సి ఉంటుంది. నిత్యం వందలాది ఫైళ్లను క్లియర్ చేయాల్సి ఉంటుంది. 5 నెలలుగా ఇన్‌చార్జి డీఆర్వోగా సమర్థవంతంగా పనిచేశారనే పేరు ఉంది. పద్మాకర్ బదిలీతో కలెక్టర్ యోగితారాణా రమేష్‌ను ఇన్‌చార్జి డీఆర్వోగా నియమించింది. డీఆర్వో పని ఒత్తిడి ఎక్కువ కావడం, ఈడి స్థాయి పోస్టు జిల్లాలో లేకపోవడంతో ఆయన జిల్లాలో పనిచేసేందుకు విముఖత చూపుతూ దీర్ఘకాలిక సెలవులో వెళ్లినట్లు తెలుస్తోంది. అందువల్లే ఇన్‌చార్జి డీఆర్‌వోగా ఆర్డీవో వినోద్‌కుమార్‌ను తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు కొనసాగాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీగా మోహన్‌రెడ్డి

ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీగా ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ మోహన్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పనిచేసిన రమేష్ దీ ర్ఘకాలిక సెలవులో వెళ్లినందున మోహన్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. మార్చి 15న ఈడీగా బాధ్యతలు చేపట్టిన రమేష్ ఇన్‌చార్జి డీఆర్వోగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.

ఏ సుగుణం వల్ల ఏది సిద్ధిస్తుంది

ఆధ్యాత్మికం



అశోక్‌శర్మ

భగవంతుడు ఇచ్చిన సుగుణాలవల్ల కొన్ని శక్తులు సిద్ధిస్తాయి. మనిషియొక్క సామర్థ్యం వల్ల అధికారం సిద్ధిస్తుంది. అలాగే జ్ఞానం చేత వైరాగ్యం, ధానం చేత కీర్తి, మర్యాద, వినయం ద్వారా సంపద లభిస్తాయి. ప్రియ పలుకుల ద్వారా మంచి మిత్రలు, భక్తిద్వారా భగవంతుడి ఆశీస్సులు అందుతాయి. ప్రతి ఒక్కరూ ఈ సుగుణాలను తమలో ఉంచుకున్నప్పుడు సిద్ధిస్తాయని శాస్త్రం చెబుతోంది. తన జీవితంలో ప్రతి మనిషి వీటిని పొందడానికి అహర్నిశలు తాపత్రయంతో ఉండాలి.

-నిజామాబాద్ కల్చరల్

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

● డి. శర్మ, పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు



భీమ్‌గల్ : ప్రభుత్వం అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి వెంటనే బదిలీలు చేపట్టాలి. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. బదిలీలు, పదోన్నతుల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలి. కొత్త ఉపాధ్యాయ పోస్టుల్ని కల్పించి, ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి. జీపీఎఫ్‌ను ఆన్‌లైన్ చేసేలా చర్యలు తీసుకోవాలి. గత ఏడాది వేసవిలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు ఈఎల్స్‌ను మంజూరు చేయాలి.

పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

● ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన గౌడ సంఘం నాయకులు

ఖిల్లా: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌడ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని శ్లాఘించారు. నిజాం పాలకుల అకృత్యాలకు వ్యతిరేకంలో నిరం తరం పోరాడిన పాపన్నగౌడ్ చరిత్రను తెలంగాణ ప్రభుత్వం సమాజంలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ మండలంలో సర్వార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటుచేయాలని తీర్మానించారు. పాపన్నగౌడ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్పించాలని, గీత కార్మికుల సంక్షేమానికి రూ.1,000 కోట్లతో ప్రత్యేకంగా కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని, గీత కార్మికులపై జరుగుతున్న దాడులను, అరికట్టాలని, సాంఘిక బహిష్కరణలకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రత్నాకర్‌గౌడ్, రాజుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, సృజనగౌడ్, అంబని శ్రీనివాస్‌గౌడ్, సురేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నేతలు

తెలంగాణ వర్సిటీ

తెలుగు హెచ్‌వోడీగా త్రివేణి



త్రివేణికి నియామకపత్రం అందజేస్తున్న వీసీ ప్రొఫెసర్ సాంబయ్య

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీగా వంగరి త్రివేణిని టీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సాంబయ్య శుక్రవారం నియమించారు. అంతకు ముందు హెచ్‌వోడీగా ప్రొఫెసర్ కనకయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో తెలుగు డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీగా నియమించిన వీసీ సాంబయ్యకు, రిజిస్ట్రార్ విద్యావర్ధినిలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు డిపార్ట్‌మెంట్‌ను విశ్వవిద్యాలయంలోనే ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషిచేస్తానని త్రివేణి పేర్కొన్నారు.


న్యావనందిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం



రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు


సిరికొండ: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ సిబ్బంది పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని (ఏపీ 25 టీబీ 6498) స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. ఉపతహసీల్దార్ ఆనంద్ కథనం ప్రకారం.. సిరికొండ మండలం రావుట్ల గ్రామం నుండి గురువారం రాత్రి వాహనంలో రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో న్యావనంది గ్రామంలో రెవెన్యూ సిబ్బంది కాపు కాసి పట్టుకున్నారు. అనంతరం రేషన్ బియ్యాన్ని వాహనం సహా సిరికొండకు తరలించారు. శుక్రవారం ఉప తహసీల్దార్ ఆనంద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉప తహసీల్దార్‌లు వసంత్, శంకర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పంచానామా చేశారు. అనంతర వాహనాన్ని సీజ్ చేసి రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణ చేస్తున్న అబ్దుల్ ఫారూక్ పై సివిల్ సప్లయ్ చట్టంలోని సెక్షన్ 6ఏ ప్రకారం కేసు నమోదు చేశారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఖాళీ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,054.90	90.31	9.214	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,900
వెండి	10 గ్రాములకు	రూ. 425

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఆనందో బ్రహ్మ- 11.00, 7.30.
జయ జానకీ నాయక - 4.30
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.15.
స్క్రీన్ 2 - జయ జానకీ నాయక - 10.40, 07.20
ఆనందో బ్రహ్మ - 01.25.
ఫిదా - 04.20.
టాయిలెట్ (హిందీ) - 10.2
స్క్రీన్ 3 - నేనే రాజు-నేనేమంత్రి -10.40, 7.15.
లై - 1.30, 10.10
పార్టిటెన్ 1947 (హిందీ)- 4.20

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో.. ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

బురదమయంగా పెర్కిట్ రోడ్డు

జర దేఖో!!



బురదమయంగా మారిన మట్టిరోడ్డు



రోడ్డుపై గుంతల్లో నీరు నిలిచిన దృశ్యం

- అడుగడుగునా గుంతలు
- వర్షం నీటితో బురద మయంగా మారుతున్న వైనం
- ఇబ్బందుల్లో వాహనచోదకులు
- పట్టించుకోని అధికారులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారు కాలనీలో మట్టి రోడ్డు బురదమయంగా మారి కాలనీవాసులు, ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐబీ రోడ్డు నుంచి శ్రీభాషిత హైస్కూల్ మీదుగా పెర్కిట్ వెళ్లే రోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలు పడి బురదమయంగా మారింది. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ సమీపం నుంచి పెర్కిట్‌లోని ఎంజీ హస్పిటల్ వరకు ఉన్న రోడ్డు మట్టి రోడ్డు కావడంతో వాహనాదారులకు ఇబ్బందిగా మారింది. ఆర్టీసీ డిపో పక్కన నుంచి ఇటీవలనే రోడ్డను ప్రారంభించారు. ఆర్మూర్ నుంచి పెర్కిట్ వైపు వెళ్లాల్సిన వాహనదారులు కొత్తబస్టాండ్ మామిడిపల్లి చౌరస్తా మీదుగా ప్రయాణిస్తే విపరీతమైన రద్దీ ఉంటుందన్న కారణంగా ఈ రోడ్డు గుండానే ప్రయాణం చేస్తుంటారు. మట్టి రోడ్డు గుంతలు పడి బురదమయంగా మారింది. ఆర్మూర్ పట్టణ శివారు నుంచి వచ్చే మురికి నీరు వెళ్లిపోవడానికి డ్రైనేజీ నిర్మించకపోవడంతో కచ్చడ్రైనేజీ ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డుపక్కన మురికి నీరు నిలిచి ప్రజలకు దుర్గంధం వస్తుంది. దీనికి తోడు పందుల బెడద ఎక్కువైంది. ఇదే ప్రాంతంలో పలు పాఠశాలలు, కళాశాలలు ఉండడంతో విద్యార్థుల రద్దీ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇదే ప్రాంతంలో పలు అపార్ట్‌మెంట్ లు కూడా నిర్మాణంమయ్యాయి. దీంతో ప్రజల రాకపోకలు పెరిగాయి. శివారు కాలనీలో ఇళ్లు నిర్మించుకుని ఇంటి పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నప్పటికి సమస్యలు మాత్రం పరిష్కరం కావడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబందిత అధికారులకు విన్నవించినప్పటికి పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇకనైనా గ్రామ పంచాయితీ అధికారులు, పాలక వర్గ సభ్యులు స్పందించి రోడ్డు బాగుచేయించి డ్రైనేజీలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

బురద రోడ్లతో ఇబ్బందులు..



పెర్కిట్‌లో శివారులోని రోడ్లు బురదమయం కావడంతో ప్రజలకు ఇబ్బందిగా మారింది. రోడ్లపై నడవాలంటే పిల్లలు అసౌకర్యానికి గురువుతున్నారు. కాలనీల్లో సీసీ డ్రైనేజీలు నిర్మించాలి. కచ్చ డ్రైనేజీలో ప్లాస్టిక్ కవర్లు, ఇతర కాగితాలు , వస్తువులు పారవేస్తుండడంతో చెత్త పెరుగపోయి మురికి కాలువలలోని నీరు నిలుస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

- పోలపల్లి సుందర్, విద్యానగర్, ఆర్మూర్

త్వరలోనే రోడ్డును బాగు చేయిస్తాం..



పెర్కిట్ శివారులోని ఎంజె ఆసుపత్రి నుంచి పోలీస్ స్టేషన్‌కు వెళ్లే రోడ్డులో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడ్డాయి. త్వరలోనే మొరం వేసి రోడ్లు బాగు చేయిస్తాం. నిధుల కొరత కారణంగా శివారు కాలనీలో పూర్తి స్థాయిలో డ్రైనేజీలు నిర్మించడంలో జాప్యం జరిగింది. ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సహకారంతో త్వరలోనే డ్రైనేజీలు నిర్మిస్తాం.

- లక్కారం విజయలక్ష్మీ, సర్పంచ్, పెర్కిట్

ఇంటర్వ్యూ

ఖరీఫ్‌లో స్వల్ప, దీర్ఘ కాలిక రుణాలు అందజేశాం



శ్యామ్, కార్యదర్శి
పీఏసీఎస్ అంకాపూర్

ఆంధ్రజ్యోతి: అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎంత మంది సభ్యులున్నారు.?

కార్యదర్శి: సహకారసంఘం పరిధిలో అంకాపూర్ గ్రామంలో ఒకటే ఉంది. 455 మంది సభ్యులున్నారు.

ఆంధ్రజ్యోతి:ఖరీఫ్‌లో ఎంతమందికి రుణాలు ఇచ్చారు. ?

కార్యదర్శి: ఖరీఫ్‌లో కోటి 18 లక్షల రూపాయలను స్వల్ప కాలిక వ్యవసాయ రుణాలను అందజేశాం.

ఆంధ్రజ్యోతి: గతఖరీఫ్‌లో అందజేసిన రుణాల వసూలు ఎలా ఉన్నాయి. ?

కార్యదర్శి: వంద శాతం వసూలు అయ్యాయి. సక్రమంగా చెల్లిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: సంఘం ద్వారా ఏఏ లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ?

కార్యదర్శి: సహకార సంఘం ద్వారా ఎరువులు, అమ్మకాలు చేస్తున్నాం. సంవత్సరానికి 50 లక్షల రూపాలయ లావాదేవీలు జరుగుతున్నాయి. అదే విధంగా రేషన్ దాకాణం కూడా నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎరువుల నిల్వలకు సరిపడ గోదాంలు ఉన్నాయా ?

కార్యదర్శి: ఎంపి కల్వకుంట్ల కవిత తమనిధులనుంచి 30లక్షలు మంజూరు చేయగా ఆ నిధులతో సొసైటీ సొంత భవనం, గిడ్డంగి నిర్మించాం.

ఆంధ్రజ్యోతి: సొసైటీ తరపున ఇతర వ్యాపారాలు చేసే ఆలోచనలు ఉన్నాయా?

కార్యదర్శి: ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కోల్డ్ స్టోరేజీ నిర్మించేందుకు కృషి చేస్తాం.

-ఆర్మూర్‌రూరల్

లెన్స్ స్టోరీ

వృథాగా ఉన్న మినీవాటర్ ట్యాంక్



ఆర్మూర్ మండలం పెర్కిట్ , కోటార్మూర్ లోని విశాఖ నగర్‌లో నిర్మించిన మిని వాటర్ ట్యాంక్ వృదాగా ఉంది. శ్రీరమా సత్య నారాయణ స్వామి ఆలయం సమీపంలోనే వాటర్‌ట్యాంక్ ఉంది. కాలనీ వాసులకు , ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండే మినీవాటర్ ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-ఆర్మూర్‌రూరల్

ఉచిత పశువైద్య శిబిరం



పశువుల దాణా ప్యాకెట్లను రైతులకు అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్యులు నారాయణ సుమారు 250 పశువులకు సోకిన వ్యాధులకు చికిత్స చేశారు. పశువులకు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యామాద్రి కవితా భాస్కర్ ఉచితంగా పశువులకు సంబంధించిన మందుల ప్యాకెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు సదాశివ్‌రెడ్డి, చిన్న నర్సింలు, కొట్టాల మోహన్; కొడిగెల మల్లయ్య, పాల్గొన్నారు.

'బీడీ పరిశ్రమను జీఎస్టీ నుంచి మినహాయించాలి'

ఆర్మూర్ రూరల్:బీడీపరిశ్రమను జీఎస్టీనుంచి మినాహియించాలని ఏఐకేఎమ్మెస్ రాష్ట్ర నాయకులు దేవారాం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో రాష్ట్ర బీడీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సూర్యశివాజీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1 నుంచి జీఎస్టీ అమలు చేస్తుండడంతో బీడీకార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేమ్మెస్ నాయకులు బీడీవర్కర్స్ నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి నిధులివ్వాలని మంత్రికి వినతి

ఆర్మూర్ రూరల్: గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు ఇవ్వాలని కోరుతూ ఆర్మూర్ మండలంలోని ఆలూరు గ్రామస్థులు శుక్రవారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయిరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావును కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయితి భవన నిర్మాణానికి 25 లక్షల రూపాయలు మంజూరు చేయాలని వారు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి నిధుల మంజూరికి హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు మోతె చిన్నారెడ్డి, తిర్మన్‌పల్లి ప్రసాద్, బొప్పారం రమేష్, బాబురావు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

'ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి'



మాట్లాడుతున్న రామానుజ జీయర్ స్వామి

ఆర్మూర్ రూరల్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అవర్చుకోవాలని శ్రీరామానుజ సహస్రాబ్ధి జీయర్ స్వామి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని రామాలయంలో శుక్రవారం భక్తుల ఉద్ధేశించి ప్రసంగించారు. భక్తి భావనతోనే వ్యక్తులు సన్మార్గంలో నడుస్తారన్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ ప్రాంతంలో శ్రీ చిన్నజీయర్ స్వామి నిర్మిస్తున్న 108 ఆలయాల గురించి ప్రజలకు వివరించారు. భక్తులనుంచి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షుడు నల్ల రుక్మారెడ్డి, సభ్యులు పుప్పాల ప్రవీణ్ కుమార్, వీడీసీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, గురడి రెడ్డి సంఘం అధ్యక్షుడు కల్లెం గంగారెడ్డి, ఆలయ పూజారి యోగానాధ్ చార్యులు మహిళలు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గోడప్రతుల ఆవిష్కరణ

ఆర్మూర్ అర్బన్ : విద్యార్థుల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచాలని సమయానుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న ఆందోళన కార్యక్రమాలకు సంబందించిన గోడ ప్రతులను శుక్రవారం ఆర్మూర్‌లో పీడీఎస్‌యూ నాయ కులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం ఈ నెల 21 బస్ డిపో ముట్టడి , 24న ఆర్‌ఎం కార్యాలయాలముట్టడి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.విద్యార్థులు,యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

'రైతు బంధు పథకంను రైతులందరూ వినియోగించుకోవాలి'

వేల్పూర్ : మార్కెట్ కమిటీ ద్వారా అమలు చేస్తున్న రైతు బందు పథకంను రైతులు వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నల్లరమేష్ సూచించారు. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీకి వివిధ పనులు రైతులకు అందించాల్సిన పథకాలు, సౌకర్యాలపై కమిటీ సభ్యులు చర్చించారు. మొక్కజొన్న, సోయా, పసుపు పంటలపై రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్‌లు రాజ్‌కుమార్, బాల్‌రాజ్, నేరేటి చిన్నారెడ్డి, రెంజర్ల రాజారెడ్డి, రాజేశ్వర్, పాల్గొన్నారు.

హలో..హలో..

నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ	9959558287				

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి


సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న గౌడసంఘం సభ్యులు


ఆర్మూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో..

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో తెలంగాణ గౌడసంఘం ఆర్మూర్ గౌడసంఘం, కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో శుక్ర వారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం తెలంగాణ గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ అంజాగౌడ్ మాటా డుతూ నిజాం రాజులకు వ్యతిరేకంగా పోరాడిన మ హోన్నత వ్యక్తి పాపన్నగౌడ్ అని కొనియాడారు. బడు గు , బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు. కా ర్యక్రమంలో అంజాగౌడ్, సత్యనారాయణ గౌడ్, ప్రకాశ్ గౌడ్, సాయిబాబా గౌడ్, హరిగౌడ్, రమేష్‌గౌడ్, భీమా గౌడ్, గోపికృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

ఆర్మూర్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో...

ఆర్మూర్ పట్టణంలోని అతిథి గృహంలో ఆర్మూర్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, జనార్ధన్‌గౌడ్, సాయిబాబా, ప్రసాద్, రమేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దా ర్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, పట్టన మండల అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, ఇట్టెం జీవన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహమూద్, అలీ, పట్టణ ప్రదాన కార్యదర్శి నర్మెనవీన్, విజయ్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

ఆర్మూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, ద్యాగ ఉదయ్, ఆకుల రాజు, మదుల వీరభద్రి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో..

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలంలోని పెర్కిట్ కొటార్మూర్ ఎల్లమ్మ ఆలయ ఆవరణలో శుక్రవారం ఆర్మూర్ డివిజన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. పాన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం జిల్లా కన్వీనర్ దేగాం యాదాగౌడ్ మాట్లా డుతు సర్యాయి పాపన్నగౌడ్ బహుజనులను సైన్యం గా ఏర్పాటు చేసుకుని జమిందారులు, రజాకార్లకు వ్యతరేకంగా పోరాటం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లింగాగౌడ్, మామిడిపెల్లి సర్పంచ్ రవిగౌడ్, దశగౌడ్, రామాగౌడ్, లింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ జన పోరాటసమితి ఆధ్వర్యంలో..

తెలంగాణ గౌడ పోరాటసమితి అద్వర్యంలో పెర్కిట్ లోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో సర్యాయి పాపన్న గౌడ్ జయంతిని నిర్వహించారు. రాష్ట్ర ప్రదాన కార్య దర్శి అమరవేణి నర్సాగౌడ్, జిల్లా అధ్యక్షులు పోగుల నగేష్ గౌడ్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ గౌడ్, నారాయణ, బాలాగౌడ్, ప్రసాద్, ఎల్లాగౌడ్, అనష్ఖగౌడ్ తధితరులు పాల్గొన్నారు.

'మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలి'


ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని వివిధ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. పట్టణంలోని రంగచారినగర్ పాఠశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్ ఒడ్డెర కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత, మాధవి విద్యాలయంలో కౌన్సిలర్ గుద్దెటి రమేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌లు వేయించాలని తెలిపారు. ఈ వ్యాక్సిన్‌తో తట్టు, రూబెల్లా వంటి వ్యాధులు రాకుండా నివరించవచ్చన్నారు.

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనా థపురం ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై స్కై బెలూన్‌తో ప్రచారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చైరస్తా సమీపంలోని బంగ్లాపై స్కై గ్లోబల్ బెలూన్ ఎగురవేశారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలు మీజిల్స్,రూబెల్లా టీకాలను వేయించాలని దీంతో తట్టు, రూబెల్లా వ్యాధి సోకకుండా నివారించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి ఆకుల రాజు, కోశాధికారి నీరజ్ కుమార్, జివి నర్సింహరెడ్డి, రఫీయెద్దిన్, గోహర్, గుజరాతి నివేదన్, జ్ఞానిచావ్లా, తిరుపతి, ఫయ్యూం పాల్గొన్నారు.

'విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదగాలి'



పాటలపై నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



ఆర్మూర్ అర్బన్ : విద్యార్థులు ఒక లక్ష్యం నిర్ధేశిం చుకుని చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్ బబ్లు అన్నారు. ఆర్మూర్ పట్ట ణంలోని సివిరామన్ జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్దులకు స్వాగతం పలు కుతూ ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మగవారితో దీటుగా ఎదగాలన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చు కోవాలని అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. సోషల్ మీడియ, వాట్సస్‌కు దూరంగా ఉండి చదువు పై శ్రద్ధ చూపాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతిలను అలరించాయి. ఈ కార్యక్రమంలో సీవీఆర్ కళాశాల కరస్పాండెంట్ కె. గిరిరాజ్, చైర్మన్ విజయ్ ప్రకాశ్, డైరెక్టర్‌లు ప్రవీణ్ రాజ్, కిషణ్, శ్రీనివాస్, ప్రిన్సిపల్ బి. నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సెన్ పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ

నందిపేట: మండలంలోని జిజి నడ్కుడ, గాదేపల్లి గ్రామాల్లో శుక్రవారం గొర్రెలను మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్ అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పథకంలో భాగంగా జిజి నడ్కుడ గ్రామంలో ఇరువై యూనిట్లు, గాదేపల్లి గ్రామంలో 2 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారు లకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కుర్మల అభివృద్ధికి కృషి చేస్తుందని, సబ్సిడీ గొర్రెలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్ కోరారు. ఈ కార్యక్ర మంలో టీఆర్ఎస్ నాయకులు కట్టు మల్లారెడ్డి, మిక్కురి చిన్నారెడ్డి, బాద్గుణ చిన్నారెడ్డి, కొండ్ర సురేష్ రెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, గొల్ల కుర్మెల సంఘం అధ్యక్షులు పోతన్న, భోజన్న, సభ్యులు లక్ష్మాజీ, మహిపాల్, పెద్ద భోజన్న, పిట్ట గంగారాం తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

నందిపేట: నందిపేట మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాల యం ఎదుటగా అలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఉద్యో గులకు సంఘీభావం ప్రకటించారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీఎస్ కమిటీ రిపోర్టు వెంటనే అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా క్యాట్ డెత్, క్యాట్ మద్రాస్‌ల తీర్పును అనుసరించి పెన్షన్ సౌకర్యం కల్పించాలి, టార్గెట్‌ల పేరుతో మానసిక వేధింపులు మానుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూ నియన్ వైస్ ప్రెసిడెంట్ టి గంగాధర్ గౌడ్, సభ్యులు ఎం గంగారాం, టి సాగర్, గంగాకిషన్, మోహన్, మౌజం అలీ, మండలంలోని బీపీఎంలె, జీడీఎస్‌ఎంలు, ఎండీలు తదితరులు ఉన్నారు.

తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని ట్యాంక్ ఎక్కిన యువకుడు

ఆర్మూర్ రూరల్ : తనకు రావల్సిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తు డిగంబర్ అనే యువకుడు శుక్రవారం ఇస్సాపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ పైకి ఎక్కాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని కొందరికి చెందిన భూమిని చదును చేయడానికి అంకాపూర్‌కు చెందిన వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చారు. ఇందులో భాగంగా కాంట్రాక్టర్ నిర్మల్ ప్రాంతానికి చెందిన డిగంబర్‌కు చెందిన ట్రాక్టర్ తో భూమి చదును చేయడానికి మాట్లాడుకున్నాడు. పని కొంతవరకు జరిగింది. కాంట్రాక్టర్ తనకు డబ్బులు ఇవ్వడం లేదని భూ యజమానులు ఇవ్వాలని ట్యాంక్ ఎక్కాడు. ఇలా ఉండగా తాము అంకాపూర్ కు చెందిన వ్యక్తితో భూమి చదును చేయడానికి ఒప్పందం కుదుర్చుకుందామని మీకు డబ్బులు ఇవ్వమని భూమి యజమానులు స్పష్టం చేశారు. సమాచారం అందుకుని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆయనకు నచ్చజెప్పి ట్యాంక్ దిగేలా చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పుట్ట ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నందిపేట: మండల కేంద్రంలో శుక్రవారం నందిపేట గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పుట్ల ఏల్లమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీ కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ మంగి రా ములు మహారాజ్ భూమి పూజ చేశారు. గౌడ కులస్తుల ఆరా ధ్యదైవం పుట్ట ఎల్లమ్మ ఆలయం త్వరలోనే నిర్మించి ఉత్సవాలు చేస్తామని గౌడ కులస్తులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నిజా మాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉల్లి శ్రీనివాస్ గౌడ్, నందిపేట గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఉల్లి రాజుగౌడ్, ఉపా ధ్యక్షులు బండి లక్ష్మణ్ గౌడ్, డైరెక్టర్లు తాడ్వాయి భూంరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, ఉల్లి నారాయణ గౌడ్, పి గంగాధర్ గౌడ్, పోస్ట్ గంగా ధర్ గౌడ్, గజ్జాగౌడ్, ఉల్లి క్రిష్టాగౌడ్, వి విఠల్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, టి భోజాగౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.


నందిపేటలో పుట్ట ఎల్లమ్మ ఆలయ నిర్మాణంకు భూమిపూజ చేస్తున్న మంగి రాములు మహారాజ్

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..................
2. SGNI ▸..................
3. FTLI ▸..................
4. CPYO ▸..................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..................
2. వేశంమాన ▸..................
3. కాగారారం ▸..................
4. వాదేయంల ▸..................


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day



స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.

❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!

రంగులు వేయండి



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

పట్టారాని పాట్లు

- పాసుపుస్తకాలు అందక రైతుల్లో ఆందోళన
- బ్యాంకుల్లో అందని రుణాలు

రుద్రూరు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ పేరుతో ముద్రించిన పట్టాపుస్తకాలకు బదులు నూతనంగా తెలంగాణరాష్ట్ర పట్టాపుస్తకాలను ముద్రించి మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. 9నెలల క్రితం నామమాత్రంగా కొంత మంది రైతులకు తెలంగాణ రాష్ట్రపట్టా పుస్తకాలను అందజేశారు. ఇది క్షేత్రస్థాయిలో ఎక్కడ అమలు కావడం లేదు. జిల్లాలో ఏ మండలాన్ని చూసిన రైతులకు పట్టాపుస్తకాలు అందలేని పరిస్థితులు ఉన్నాయి. పట్టాపుస్తకాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టాపుస్తకాలు ఉంటేనే రుణాలను ఇస్తామని బ్యాంకు అధికారులు తేల్చి చెబుతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం, అధికారులు చేస్తున్న తప్పిదాలతో రైతులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. పంట పెట్టుబడికోసం రుణాలు లేక ప్రైవేటు అప్పులు తెచ్చి మరి పంటలను సాగు చేసే దుస్థితి రైతులకు దాపురించింది. ప్రైవేటు అప్పులకు కాస్తంత వడ్డీ ఎక్కువైన రైతులకు తీసుకోకతప్పడం లేదు. దీంతో పంటపై వచ్చిన దిగుబడి లాభాలు కాస్త తెచ్చిన అప్పులు, వడ్డీలకు సరిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వపెద్దలు ఇలా అవస్థల పాలు చేయడం గమనార్హం.

● రుణమాఫీపై సైతం నీలినీడలు..

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని చెబుతున్నా ఆ పథకం ఎక్కడా సత్ఫలితాలను ఇవ్వడం లేదు. కొత్త రుణాల కోసం ఎవరైన రైతులు బ్యాంకుకు వెళ్తే మీకు రుణమాఫీ అయినా అది వడ్డీకే సరిపోయిందంటూ, ఇంకా బ్యాంకుకు అప్పు ఉన్నావంటూ బ్యాంకు అధికారులు చెబుతుండటంతో రైతులు కంగుతింటున్నారు. ప్రభుత్వం రైతుసంక్షేమం కోసం చేస్తున్న కృషి చూస్తుంటే నిజమేనా? కాదా అన్న సందేహాలు రైతులను వ్యక్తమవుతున్నాయి. ఎక్కడ చూసిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రుణాలు రాక, రుణమాఫీ పూర్తిస్థాయిలో వర్తించక రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు స్పందించి తెలంగాణ రాష్ట్ర పట్టాపుస్తకాలను త్వరలోనే అందించి రైతుల సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే రైతులు ఆందోళన బాటే పట్టే ప్రమాదముంది.

● 9నెలలుగా కార్యాలయం చుట్టూ చక్కర్లు..

కొత్త పట్టాపుస్తకాల కోసం రైతులు తహసీల్దార్ల కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్న ప్రయోజనం మాత్రం శూన్యం. ఇదిలా ఉండగా కొత్త భూములను కొనుగోలు చేసిన రైతులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టాపుస్తకాల కొరతతో రిజిస్ట్రేషన్‌లు కాక అవస్థలు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పట్టాపుస్తకాలు భూములు కొనుగోలు చేసిన వారికి సైతం రుణాలు అసలుకే అందడం లేదు. పట్టామార్పిడి చేసుకునే వారికి సైతం పట్టాపుస్తకాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. పట్టామార్పిడి చేసుకోవాలన్న ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఉన్న డబ్బులు ఖర్చు చేసి మరి భూములను కొనుగోలు చేస్తే పెట్టుబడికి చిల్లిగవ్వ సైతం లేదని భూములు కొనుగోలు చేస్తున్న రైతులు వాపోతున్నారు. ఇంత దారుణ పరిస్థితులను ఎదుర్కొంటున్నా ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చే ప్రత్యామ్నాయ చర్యలను సైతం చేపట్టడంలో విఫలమవుతోంది.

రాష్ట్రమంతటా ఇదే సమస్య..



ఒక్క మన జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఈ సమస్య ఉంది. దీనిపై అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లడం జరిగింది. రాష్ట్రస్థాయిశాఖ అధికారులు స్పందిస్తే ఈ సమస్యను పరిష్కరించవచ్చు. అప్పటి వరకు మేము కూడా ఏమి చేయలేం.

- డేవిడ్ బర్నాబాస్, తహసీల్దార్, రుద్రూరు

ఒక్క పీహెచ్‌డీ అవార్డు రాకపోవడం శోచనీయం : వీసీ

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయంలో పదేళ్లుగా ఒక్క పీహెచ్‌డీ అవార్డు కూడా రాకపోవడం శోచనీయమని, పరిశోధన, నాణ్యత ప్రమాణాలు మరింత పెంపుచేయాలని తెలంగాణ యూనివర్సిటీ వైస్‌చాన్సిలర్ ప్రొఫెసర్ సాంబయ్య అన్నారు. అధ్యాపకుల ర్యాంక్ ఏదైనా సమన్యాయం సీనియారిటీ ప్రాతిపదికగా తాను నిర్ణయాలు తీసుకుంటానని, అందరికీ అవకాశాలు కల్పిస్తానని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం పలు విభాగాలకు చెందిన ప్రొఫెసర్లకు పలు పదవులను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరింత బాధ్యతతో విధుల్లో రాణించాలని ఆయన సూచించారు. అఫిలియేట్ కళాశాలల గవర్నింగ్ బాడిలో కూడా సహాయ ఆచార్యులను నియమిస్తానని ప్రస్తుతం ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించి రద్దు చేస్తానన్నారు. వీసీ, రిజిస్ట్రార్‌లను అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఘనంగా సన్మానించా రు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ సాంబయ్య

● టీయూలో సేంద్రియ సేద్యం..

తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్‌లో 570 ఎకరాల సువిశాలమైన స్థలంలో 10 ఎకరాలలో ఆర్గనిక్ ఫార్మింగ్ ద్వారా కూరగాయలు పెంచాలని నిర్ణయించినట్లు వీసీ సాంబయ్య తెలిపారు. సెంట్రల్ లైబ్రెరీ పక్క స్థలంలో భూమిని చదును చేయడం ప్రారంభించారు.

● సీజీసీగా ప్రొఫెసర్ నసీం నియామకం..

తెలంగాణ యూనివర్సిటీ కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కింద ప్రొఫెసర్ నసీం నియామకం అయ్యారు. రెండు సంవత్సరాల పాటు ఉంటారు. కళాశాలల ప్రారంభం అనుమతులు, తనిఖీలు, కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సెలింగ్ విధులు ఉంటాయి. తన నియామకం పట్ల వీసీ సాంబయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. వర్సిటీ ఆంగ్లం విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ కేవీ రమణాచారిని నియమించారు.

22న కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

● ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

మోర్తాడ్: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శుక్రవారం 1 లక్ష 70 వేలతో బోర్, మోటార్, ట్యాంక్ నిర్మాణానికి డీఎమ్ రాంచంద్రమూర్తి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బస్టాండ్‌లో ప్రయాణికులకు నీటి సమస్యపై పరిశీలించిన అనంతరం బోర్, మోటార్, ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దీంతో బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న తాగు నీటి సమస్య తీరుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దడివె నవీన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, ఏఎమ్‌సి డైరెక్టర్ చిన్న రాజేశ్వర్, పూర్ణానందం, ఇంత్యాజ్ తదితరులు పాల్గొన్నారు.

'పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త పనిచేయాలి '



నియామక పత్రాన్ని అందజేస్తున్న రుయ్యాడి రాజేశ్వర్

బాల్కొండ: గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని బాల్కొండ అసెంబ్లీ ఇంచార్జి రుయ్యాడి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం ముప్కాల్ మండల పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే 6 మాసాల్లో చాలా మార్పులు వస్తాయని, ముఖ్యమైన ఇతర పార్టీ నాయకులు తమ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. 2019 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. అంతకుముందు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా దాసరి గంగాధర్ (నాగంపేట్), ఉపాధ్యక్షుడు చిలుక నరేష్(ముప్కాల్), కార్యదర్శులుగా టౌటి రమేష్, ఏలిచాల క్రాంతి(ముప్కాల్) ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిలుక రఘునందన్, జిల్లా కార్యదర్శి దమాంకర్ శ్రీనివాస్, మండల నాయకులుదన్‌రాజ్, మజీద్, సతీష్, శివ, నర్సింగ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

లెన్స్ స్టోరీ

నీరు వృధాగా పోతున్నా పట్టించుకోరా?



వేల్పూర్:మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని కొన్ని మినీ వాటర్ ట్యాంక్‌లు నిండిపోయి వృధాగా నీరు పారుతుంది. కరంటు ఉన్నంత సేపు ట్యాంకులను బోరు మోటర్ నుంచి పైపులైన్ నిండి నీరంతా వృధాగా పోతున్నప్పటికి బోరుమోటర్ బంద్ చేయడం లేదని దీంతో వృధాగా నీరు పోతుందని గ్రామస్థులు తెలిపారు.

'గణేష్ ఉత్సవాలకోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలి'

భీమ్‌గల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హిందువుల మనోభావాలు దెబ్బ తీయకుండా గణేష్ ఉత్సవాలకు కూడా నిధులు మంజూరు ఇవ్వాలని భీమ్‌గల్ మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రంజాన్, క్రిస్మస్, వేడుకల కోసం నిధులు మంజూర చేస్తోందని ,అదే విధంగా గణేష్ మండపాల కోసం ఆంక్షలు వదించకుండా ఉచిత విద్యుత్ ఇవ్వాలని బీజేపీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి అన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి పొందడం పోలీసుల పర్మిషన్ తీస్కోవడం విద్యుత్ చార్జి చెల్లించడం లాంటి ఆంక్షలు విధించడం సరయినదికాదన్నారు. ప్రభుత్వం ఆంక్షలను విరమించుకోవాలన్నారు. రంజాన్, క్రిస్మస్ వేడుకల కోసం ప్రభుత్వం ఏ విధంగా నిధులు ఇస్తుందో అదే విధంగా గణేష్ పండుగకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలోని బీజేపీ నాయకులు ముత్తెన్న, మూడెడ్ల శ్రీనివాస్, ఈశ్వర్, భాస్కర్ ,హరిప్రసాద్, నరేష్, జలం గౌడ్, ప్రశాంత్, నరేష్, బాలరాజు, తదితరు లున్నారు.



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఆంధ్రజ్యోతి
17 6
బాల్కొండ
నిజామాబాద్ । శనివారం 19 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

'మీజిల్స్, రూబెల్లాను తరిమేద్దాం'



టీకా కిట్టును పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో



బషీరాబాద్ పాఠశాలలో..



అంక్సాపూర్‌లో...

ఆర్మూర్ రూరల్ : మీజిల్స్ రూబెల్లా టీకాను 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పని సరిగా వేయించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్ అన్నారు. ఆర్మూర్ మండలం ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మీజిల్స్, రూబెల్లా టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు టీకాపై అవగాహన కల్పించాలన్నారు. టీకా తీసుకున్న విద్యార్థులతో మాట్లాడారు. టీకా వేయడం వల్ల ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎలాంటి చర్యలు తీసుకుంటారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంత డోస్ ఇస్తున్నారు, పాఠశాలల్లో అందరు సహకరిస్తున్నారా అని దేగాం వైద్యాధికారిణి స్వాతివి నూత్నను అడిగారు. రెండో రోజు 2వేల 620 మంది పిల్లలకు టీకాలు వేయాల్సి ఉండగా 2వేల 338 మంది పిల్లలకు 89 శాతం నమోదైంది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఇవో నాగరాజు, నారాయణ, స్వరూప, నాగమణి, పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: మండంలోని బషీరాబాద్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు రూబెల్లా,తట్టువ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మండల ఎంపీపీ మలావత్ కౌసల్యప్రకాష్, శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 9 నుంచి 15 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు ఈ వ్యాధి సోకుతుందని ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బోడ జమునదేవేందర్, ఎంపీటీసీ శ్రీరాముల సురేఖమురళి, చౌట్‌పల్లి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సౌజన్య, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బద్దం చిన్నారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు లుక్క గంగాధర్, ఎస్ఎంసీ చైర్మన్ బీఎన్ మోహన్, భూమేశ్వర్, తోట రాజన్న, బైకాన్ మహేష్, ప్రధానోపాధ్యాయులడు గంగారాం ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు,

ఏర్గట్లలో..

ఏర్గట్ల: మండలంలోని తొర్తి గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ ప్రాణాంతకమైన వ్యాధి నివారణకు ఎమ్మార్ వ్యాక్సిన్ తల్లిద్రండులు ప్లిలలకు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల గంగాధర్, టీచర్లు, అంగ్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: మీజిల్స్, రూబెల్లా వైరస్‌ను తరిమేదామని మధర్‌థెరిస్సా పాఠశాల కరస్పాండెంట్ రామలక్ష్మి అన్నారు. శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో మీజిల్స్, రూబెల్లాపై అవగాహణ కల్పించారు. ప్రతి 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ టీకాలు వేయించాలని అన్నారు. అందుకు ప్రభుత్వం పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు వేస్తున్నారని తెలిపారు. ఈ వ్యాధితో పిల్లలకు న్యూమోనియా, గుండెజబ్బులు వ్యాప్తి చెంది ఆపాయం కల్గుతుందని అన్నారు. గర్భం దాల్చిన వారికి సోకితే పుట్టబోయే శిశువుకు ప్రాణాపాయం సంభవిస్తుందని, టీకాలు తప్పని సరిగా వేయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు నర్సింహారెడ్డి, ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్ : భీమ్‌గల్ మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్‌లో శుక్రవారం 350 మంది విద్యార్దులకు ఎంఆర్ టాకాలు ఇప్పించినట్లు ప్రదానోపాధ్యాయుడు రవినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి. శర్మ, ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, బోధనాసిబ్బంది, నీరజ, జ్యోతి, నీలారాణి, నాగరాజు, ఝాన్సీ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు. బాబానగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలను ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రవి, నాగుల భూమన్న, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అంక్సాపూర్‌లో..

వేల్పూర్ : మండలంలోని అంక్సాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ఎంఆర్ టీకా ను విద్యార్థులకు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలల్లోని విద్యార్థులందరికి వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మీజిల్స్, రూబెల్లా వ్యాధి రాకుండా ఎంఆర్ టీకాను వేశారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు లోపు పిల్లలందరు ఈ టీకాను వేసుకో వాలని పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సివి.నర్సింహ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ కాంతయ్య, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శ్రీలత, స్వరూప, మంజూల, ఉపాధ్యాయులు విఠల్, వెంకటరమణ, ఆశవర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మహిళలు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి'

కమ్మర్‌పల్లి: మహిళలు తమకు ప్రభుత్వం ద్వార అందే పథకాల పట్ల సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని కమ్మర్‌పల్లి ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ ఫణిభూషన్ అన్నారు. శనివారం మండలంలోని నాగాపూర్ గ్రామంలో మహిళలకు నగదురహిత లావాదేవీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదురూపంలో డబ్బులు వినియోగించేబదులు నగదురహిత లావాదేవీలు చేయాన్నారు. ఏటీఎంల వినియోగం, ఆధార్ కార్డుల ద్వార లావాదేవీలు, అంతర్జాల వినియోగం విధానాన్ని మహిళకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంబాడి శంకర్, సీసీ నవీన్, వీవో అద్యక్షురాలు స్వరూప, గ్రామమహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



నాగాపూర్‌లో నగదురహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న ఆంధ్రాబ్యాంక్ మేనేజర్

ఎన్ఐవోఎస్ పరీక్షలకు అభ్యాసకులు హాజరయ్యేల చూడాలి

● ఎంపీపీ మలావత్ కౌసల్య ప్రకాష్



గ్రామ సమన్వకర్తలకు పరీక్షల సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ

కమ్మర్‌పల్లి: సంపూర్ణ అక్షరాస్యతి నిమిత్తం నేడు మండలంలో నిర్వహిచే జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలకు అభ్యాసకులు తప్పక హాజరయ్యోలా తగు చర్యలు తీసుకోవాలని కమ్మర్‌పల్లి ఎంపీపీ మలావత్ కౌసల్య ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయలంలో ఎన్ఐవోఎస్ పరీక్షల నిర్వహన నిమిత్తం ఏర్పాటు చేసిన సాక్షరాభారత్ గ్రామ సమన్వకర్తల సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు అక్షరాస్యులైన వయోజనులకు నిర్వహించే ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయోజనులు ఎన్ఐవోఎస్ పరీక్షలకు హజరు కావడంవల్ల విలువైన సర్టిఫికెట్లతో పాటు కలిగే లాభాలను గ్రామంలో ఆవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు,ఉద్యోగుల సమన్వయంతో ఇన్విజిలేటర్ల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పరీక్షలకు కావలసిన ప్రశ్నపత్రాలు, తదితర సామగ్రిని గ్రామ సమన్వయక్తలకు అందజేశారు. శనివారం మండలంలోని కమ్మర్‌పల్లి, ఉప్లూర్, హసాకొత్తూర్ బషీరాబాద్, కోనాసముందర్ గ్రామాలలో ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహింపబడతాయని సాక్షరాభారత్ మండల కోఆర్డినేటర్ ఎండి సాజీత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ సూపరింటిండెంట్ గంగాధర్, గ్రామ సమన్వకర్తలు సామెర సుమన్, మోర్తాడ్ ఉమేష్, కమటం అరుణ, పాలెపు సుకణ్య, డి లక్ష్మీ, మోర్తాటి రజిత తదితరులు పాల్గొన్నారు.

సునీల్ యువసేనలో చేరిన బఢాభీమ్‌గల్ యువకులు



సునీల్‌కుమార్‌ను కలిసి మద్దతు ప్రకటిస్తున్న బడాభీమ్‌గల్ యువకులు

భీమ్‌గల్ : భీమ్‌గల్ మండలంలోని బడాభీమ్‌గల్‌కు చెందిన యువకులు టీఆర్ఎస్ నాయకుడు సునీల్ కుమార్ యువసేన లో చేరి శుక్రవారం ఆయన వర్గంలో చేరినట్లు ప్రకటించారు. ఇటీ వల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మోర్తాడ్ లింబాద్రి, పిట్ల శ్రీనివాస్, వేణుతో పాటు దాదాపు వందమంది యువకులు సునీల్ కుమార్‌ను కలిశారు. మాజీ ఎంపీ ఇపతుక్యాజీ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదారబాద్‌లో సునీల్ కుమార్‌ను కలిసి భవిష్యత్‌లో తమ సంపూర్ణ మద్దతు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. మద్దతు ప్రకటించిన వారిలో లింబాద్రి, శ్రీను, వేణు, అశోక్, గణేష్, ప్రభు, మురళి, దేవేందర్, భూమేశ్, తో పాటు యువకులు ఉన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు బలేష్ ఎంపిక

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల కేంద్రంలోని శ్రీసాయి టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న బలేష్ జాతీయ స్థాయి అండర్-19 కబడ్డీ పోటీలకు ఎంపిక యినట్లు ఎండి రాజేశ్వర్ తెలిపారు. ఈ నెల 13వ తేదీన వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 పోటీల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికయరన్నారు. ఈ నెల 25న జాతీయ స్థాయిలో బెంగుళూర్‌లో జరిగే కబడ్డీ పోటీల్లో బలేష్ పాల్గొంటారన్నారు. ఈ మేరకు శుక్రవారం బల్లేష్ సంస్థ ఎండి రాజేశ్వర్ కొంతనగదును ఇచ్చి ప్రోత్సహించిన అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలు,ప్రదీప్,రాణి, మహేష్, పాల్గొన్నారు.

లక్కోరలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

వేల్పూర్: మండలంలోని లక్కోర గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడు కలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాటి సుభాష్‌గౌడ్ హాజరై మాట్లాడారు. గౌడ కులస్తుల అణిముత్యం , గోల్కొండ కోటను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ప్రతి గ్రామంలో జరపాలన్నారు. బహుజన విప్లవ వీరుడైన సర్దార్ సర్వాయి పాపన్న చేసిన ప్రజల సేవలను కొనియాడుతూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కేమ్ బ్రిడ్జి యూనివర్సిటిలో ఉన్న సర్వాయి పాపన్న విగ్రహన్ని హైదరాబాద్ ట్యాంకు బండిపైన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టించాలని, సర్దార్ సర్వాయి పాపన్న ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవిగౌడ్, గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నర్సాగౌడ్, ధశగౌడ్, గంగాధర్ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

మందు గుండు సామగ్రి నిల్వ గోదాంపై సీపీకి ఫిర్యాదు


నంది పేట: మండలంలోని వన్నెల్(కె) గ్రామంలో పేలుడు పదార్థాలు, మందు గుండు సామగ్రి నిల్వ గోదాము నిర్మాణంపై స్థానిక రైతు వాకిటి సాయరెడ్డి శుక్రవారం జిల్లా పోలీస్ కమీషనర్ కార్తికేయకు ఫిర్యాదు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా పొలాల మధ్య సర్వే నెంబరు 418/3లో నిర్మిస్తున్నారని, కొద్ది దూరంలోనే జిల్లా పరిషత్ హైస్కూల్ ఉంటుందని తెలిపారు. పేలుడు పదార్థాల నిల్వకు అనుమతులు ఇస్తే భవిష్యత్తులో ఏదైనా అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. అక్రమంగా నిర్మిస్తున్న గోదాం నిర్మాణంను వెంటనే నిలిపివేయాలని వాకిడి సాయరెడ్డి సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. అంతే కాకుండా ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్, మండల తహసీల్దార్ ఉమా కాంత్‌కు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు.

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. AAZ, BDX, DIT, HPN, ----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు
(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి
18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు
(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A,




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.
23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31–35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B
32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E
33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K
34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J
35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A
36. P అంటే x. Q అంటే ÷. R అంటే -. S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F
40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ	
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి	
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ	
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ	
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి	
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ	
		19) సి	27) సి	35) డి	43) సి	
		20) బి	28) ఎ	36) బి	44) బి	

ఉద్యోగాలు

ఐఆర్‌డీఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డీఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసీఏ/ ఐసీడబ్ల్యుఏఐ/ ఎసీఎంఏ/ ఎసీఎస్/ సీఏఫ్ఏ/ ఎల్ఎల్‌బీ పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటీఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'ముస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్ల మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రీ, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్ల మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

ఆదర్శం

ప్రైవేటుకు దీటుగా బోధన

● టీచర్ల కృషికి గ్రామస్థుల తోడ్పాటు ● 120 నుంచి 250కి చేరిన విద్యార్థుల సంఖ్య ● ఆదర్శంగా నిలుస్తున్న పిట్లం ప్రభుత్వ ఇంగ్లిషు మీడియం పాఠశాల

పిట్లం : ప్రైవేటుకు దీటుగా పిట్లం ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులతో కళకళలాడుతోంది. ప్రభుత్వం తెలుగు మీడియం పాఠశాలకు విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ఎలాగైన పూర్వవైభవం తెవాలనుకున్నారు ఉపాధ్యాయులు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని నియోజకవర్గ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎంపీ బీబీపాటిల్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి 1 నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వం నుంచి అనుమతి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరగా, 2017 సంవత్సరంలో ప్రభుత్వం ఇంగ్లిష్ మీడియం బోధనకు అనుమతి ఇచ్చింది. అందరి సహకారంతో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం నేర్పుతున్నామని చెబుతూ వారి పిల్లలను సర్కారు పాఠశాలకు పంపాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాల తేడాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అందించే భోజనం, దుస్తులు, బ్యాగులు, పౌష్టికాహారం పై తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించారు. బడిఈడూ పిల్లలందరికి విద్యానందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఏ విధంగా నష్టపోతున్నారో సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రైవేటుకంటే ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమమైన ఇంగ్లిష్ బోధించ గలమని నమ్మకం కలిగించారు. మధ్య తరగతి కుటుంబాలకు ప్రైవేటు ఫీజులు ఎంత భారంగా మారినాయో తెలుపడంతో తల్లిదండ్రులు మార్పు చెంది, ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ప్రైవేటు పాఠశాల మాన్పించి, ప్రభు త్వ పాఠశాలకు పంపుతున్నారు. ప్రభుత్వం నూతనంగా 2017 లో ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల బోధన ఏర్పాటుకు కృషి చేయడం నిరుపేదలకు చాలా బాగుందని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



విద్యార్థులందరికీ ఒకే రకమైన దుస్తులు



గదులలో వాల్‌పెయింటింగ్

తల్లిదండ్రుల ఆశలు వమ్ముకానివ్వం..



ప్రైవేటు పాఠశాలను మాన్పించి ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో తాము చెప్పగానే చేర్పించిన విద్యార్థుల తలిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చక్కని బోధన అర్థమయ్యేలా బోధిస్తాం. ఉత్తమ విద్యార్థులుగా త యారు చేయడానికి నిరంతం కృషి చేస్తాం.

-రాములు, ఉపాధ్యాయుడు

గదులు సరిపోవడం లేదు..



ఇంగ్లిష్ మీడియం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. గదులు సరిపోవడం లేదు. గదులు లేక ఇబ్బందికరంగా ఉంది. ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాల చాలా బాగుంది.

-వైష్ణవి, విద్యార్థిని

అందరి సహకారంతోనే సాధ్యం..



మండల కేంద్రంలో ఇంగ్లిష్ మీడియం ఏర్పాటు ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సహకరించారు. ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులను చేర్పించాలని తాము చేపట్టిన ప్రచారానికి అందరు తోడ్పాటు అందించటంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. -రమేష్‌వర్మ, ప్రధానోపాధ్యాయుడు

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..



ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లిష్ బోధనకు అవసరమైన సౌకర్యాలు, ఇతర వస్తువులు అందరి సహకారంతో అందిస్తాం. ప్రైవేటు పాఠశాలను మరిపించే విధంగా ప్రైమరీ పాఠశాలలో చక్కని వాల్‌పేయింటింగ్ వేయించాం, విద్యార్థులకు ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందిస్తుంది.

-దేవీసింగ్, ఎంఈవో

'అధికారులు నిబద్ధతతో పని చేయాలి'

డిచ్‌పల్లి: బంగారు తెలంగాణ సాధనలో భాగంగా జిల్లాలోని అధికారులందరూ నిబద్దతతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూడాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏవోలతో కలిసి తెలంగాణ విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ భవనంలో పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అధికారుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాళ్‌లో గుడ్ గవర్నెస్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసిన విధంగానే తెలంగాణ ప్రభుత్వం కూడా అన్ని జిల్లాల్లో అన్ని శాఖల అధికారులకు ఈ గవర్నెస్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి అధికారి పర్సనల్ డెవలప్‌మెంట్‌పై, సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించాలని, టైం మేనేజ్‌మెంట్, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం, బడ్జెట్ అంశాలపై ప్రతి అధికారి పూర్తిగా పరిజ్ఞానంతో ఉండాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులను జిల్లా వ్యాప్తంగా ఈనెలాఖరులోపు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో రాములు, డ్వామా పీడీ వెంకటేశ్వర్లు, డీఈవో నాంపల్లి రాజేష్, జిల్లాలోని తహసీల్దార్లు ఎంపీడీవోలు, ఏడీఏలు, వ్యవసాయశాఖ అధి కారులు, ఏఎస్‌వోలు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా నేడు విద్యాశాఖ అధికారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు, ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీపీవో రాములు సూచించారు.



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

నేడు మెగా జాబ్, రుణమేళా

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ

పెద్దబజార్ : కేంద్ర కార్మిక ఉపాధికల్పన శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని హరిచరణ్ హిందీ మార్వాడి విద్యాలయంలో మెగా జాబ్‌మేళా, రుణమేళా నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని ప్రగతినగర్‌లోగల బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే జాబ్‌మేళాకు ఉదయం 10గంటలకు కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ఎస్సెస్సీ నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్‌మేళాకు ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు. జాబ్‌మేళాకు టెక్ మహేంద్ర, కార్వే, వీడియోకాన్, సన్‌లైన్, నవతగ్లోబల్ వంటి ప్రముఖ 60 కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హులను ఎంపిక చేస్తారన్నారు. అదేవిధంగా ఐదు జాతీయ బ్యాంకులు మేళాలో పాల్గొంటాయని ముద్ర రుణాల పంపిణీ కోసం అర్హత ఎంపిక ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీజేపీ నగర అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి గంగాధర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన యూపీ బృందం



మార్కెట్‌ను పరిశీలిస్తున్న యూపీ బృందం

ఖిల్లా : వ్యవసాయ మార్కెట్ కమిటీని శుక్రవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆశాఖ బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా యార్డ్‌లో అమలవుతున్న ఈ-నామ్ విధానాన్ని పరిశీలించారు. మార్కెట్‌లో రైతులకు కల్పిస్తున్న వసతులను పర్యవేక్షించారు. ఈ బిడ్డింగ్‌లో జరుగుతున్న వ్యాపార లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌కు రైతులు ఏఏ ఉత్పత్తులు తీసుకువస్తున్నారో పరిశీలించారు. అనంతరం మార్కెట్‌యార్డ్ సిబ్బందితో చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు. కంప్యూటర్ గదిని పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్‌కు పర్యటించిన బృందంలో ఉత్తరప్రదేశ్ మార్కెటింగ్‌శాఖ అదనపు డైరెక్టర్ జీతేందర్ ప్రతాప్ సింగ్, డిప్యూటీ డైరెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, లక్నో కార్యదర్శులు ఉన్నారు. వారివెంట నిజామాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి స్వరూపరాణి, సిబ్బంది ఉన్నారు.

అంకాపూర్‌ను సందర్శించిన ఉత్తర ప్రదేశ్ అధికారులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని శుక్రవారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అధికారులు సందర్శించారు. గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న, పసుపు, కూరగాయల పంటలు, నీటి స్టోరేజీ ట్యాంకులను పరిశీలించారు. మొక్కజొన్న పంట దిగుబడులు, మార్కెటింగ్ సౌకర్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి పంటల సాగులో ఆర్మూర్ ప్రాంత రైతులు అవలంభిస్తున్న పద్ధతులను ఉత్తర ప్రదేశ్ అధికారులకు వివరించారు. ఏడీ జితేంద్ర ప్రతాప్‌సింగ్, డీడీఏ నరేంద్రకుమార్ మాలిక్, సత్యేంద్ర కుమార్, తివారి, సంజయ్‌కుమార్ సింగ్, గురడి రెడ్డి కార్యదర్శి కెకె బాజన్న వున్నారు.

నగరంలో నేడు విద్యుత్ కోత

సుభాష్‌నగర్: మరమ్మతుల కారణంగా నగరంలో ని పలు చోట్ల శనివారం విద్యుత్ కోత ఉంటుందని నగర ఏడీ అంజాగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని మహాలక్ష్మీనగర్, బ్యాంక్ కాలనీ, పాంగ్రా, మాధవనగర్, ఆర్యనగర్, హౌసింగ్ బోర్డు, సంజీవ్‌రెడ్డినగర్, బోర్గాం(పి) ప్రాంతాల్లో కోత విధిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని తెలిపారు. ఆర్యనగర్‌లోని 33/11 కేఎస్ఎస్ ఆర్యనగర్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

- అపోహలను నమ్మొద్దు
- సీపీ కార్తికేయ

ఖిల్లా: ప్రజలు అపోహలను నమ్మి లేనిది ఉన్నట్లుగా ఉన్నదిలేనట్లుగా తెలుసుకుని భయభ్రాంతులకు గురికావొద్దని అటువంటి అపోహలను నమ్మి మోసపోవద్దని పోలీస్ కమీషనర్ కార్తికేయ అన్నారు. శుక్రవారం స్థానిక బస్వాగార్డెన్‌లో వివిధ వర్గాల వారితో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండలి నిర్వాహకులు ప్రతీ ఒక్కరు వారి వారి మండలి సభ్యులతో కలిసిమెలిసి నిర్వహించు కోవాలన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ఆనంద్‌కుమార్, ఎన్. శివకుమార్, కె.మోహన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ వెంకన్న, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, సార్వజనిక్ గణేష్ మండలి కన్వీనర్ రంచోడ్‌దాస్, హిందువాహిని, సంస్కార భారతి, భజరంగ్‌దళ్, శివసేనా, బీజేపీ విశ్వహిందు పరిషత్, అన్ని మండళ్ల గణేష్ నిర్వాహకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీ

'గణేష్ పండుగకు డీజేల అనుమతి నిషేధం'

ఖిల్లా: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ మండలాల వద్ద డీజేల వాడకం నిషేదించినట్లు పోలీస్ కమీషనర్ కార్తికేయ తెలిపారు. సౌండ్ సిస్టం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా సుప్రీం కోర్టు ఆదేశామేరకే సమీక్ష సమావేశాన్ని శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ పండుగ సందర్భంగా సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సాధారణంగా మాత్రమే సౌండ్ సిస్టమ్ వాడుకోవాలని సూచించారు. అలా కాకుండా ఎవరైన డీజే సౌండ్ సిస్టమ్ వాడినట్లైతే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని తెలిపారు. గణేష్ మండపం చుట్టు పక్కల లేదా సంబందిత కాలనీ ప్రాంతాల్లో వయస్సు పైబడినవారు, విద్యార్థులు, అనారోగ్యాలతో ఉన్నవారు ఉంటారు. ఈ సందర్భంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ఆనంద్‌కుమార్, ఎన్. శివ కుమార్, కె. మోహన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సీహెచ్ వెంకన్న, డీజే నిర్వాహకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేందర్

'ఎంపీ అనుచరులను కాపాడేందుకే ఏబీవీపీపై ఆరోపణలు'

నిజామాబాద్ అర్బన్: నందిపేట మండలం ఐలాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యకినొద్దీన్‌పై ఆగస్టు 15న ఎంపీ కవిత అనుచరులు దాడి చేశారని దానిని కప్పిపుచ్చేందుకే ఏబీవీపీపై ఆరోపణలు చేస్తున్నారని ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ మట్టరాఘవేందర్ విమర్శించారు. శుక్రవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ జెండాకు వందనం చేయడం, ఎగరవేయడం, జాతీయ గీతం పాడటం అనేది భారతీయ పౌరులుగా అందరికర్తవ్యం అని డ్రెస్ కోడ్, చెప్పులు, షూస్‌లు వేసుకోవడం, వేసుకోకపోవడం అప్రస్తుతమన్నారు. అటువంటి మూడనమ్మకాలకు ఏబీ వీపీ పూర్తి వ్యతిరేకమన్నారు. ఈ సంఘటనకు ఎంఐఎం నేత అక్బరొద్దీన్ ఓవైసీ మతం రంగు పూసి రెచ్చగొట్టే ప్రయత్నం చేయడాన్ని ఏబీవీపీ ఖండిస్తుందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం ఎంపీ కవిత చేసే ఆగడాలను సహించేది లేదని నిజా నిజాలను త్వరలోనే బయటపెడ తామన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. వాస్తవ విషయాలు విద్యార్థులకు తెలుసని ఈ సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ రాకేష్, నాయకులు జగన్మోహన్, ప్రవీణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌ను కలిసి వినతి

ఐలాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌పై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించి సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని ఏబీవీపీ నాయకులు శుక్రవారం సాయంత్రం ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

గౌడ కులస్థులు ఐకమత్యంగా నిలిచి అభివృద్ధిని సాధించాలి

- ఎమ్మెల్సీ వీజీ గౌడ్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వీజీ గౌడ్

ఇందూరు: గౌడ కులస్థులు ఏకతాటిపై నిలిచి అభివృద్ధిని సాధించాలని ఎమ్మెల్సీ వీజీగౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 367వ జయంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ వీజీగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బడుగు బలహీన వర్గాలపై మొగల్ రాజులు, వారి సైన్యం చేసిన అరాచకాలను వీరోచితంగా పోరాడి నిరోదించారన్నారు. వరంగల్ జి ల్లా మారుమూల గ్రామం విలాస్‌పూర్‌లో జన్మించిన ఆయన సామాన్య కుటుంబంలో గీత కార్మికుడిగా జీవనం సాగించేవారన్నారు. గీత కార్మికులు చెట్టుపై నుంచి పడి ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం నుంచి రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్నామన్నారు. గీత కార్మికులు కుల వృత్తిలేక గల్ఫ్‌బాట పట్టి తిరగివస్తూ అప్పులపాలవుతూదుర్బర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. అన్ని కులాలకు అదుకున్నట్లే గౌడ కులస్తులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని సిఎం కేసిఆర్‌కు విన్నవించారని తెలిపారు. గీత ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డ్రిప్ ఇరిగేషన్ పథకాన్నిగౌడ కులస్తులకు అందజేయాలని కోరామన్నారు. నగరంలో సోసైటీల పునరుద్దరణకు తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ముందుగా ఎమ్మెల్సీ వీజిగౌడ్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెరుకుల లక్ష్మన్‌గౌడ్, బాబాగోని నర్సాగౌడ్, డాక్టర్ నర్సాగౌడ్, రవీందర్‌గౌడ్, రాజాగౌడ్, శంకర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పర్శాగౌడ్, మధుసూధన్‌గౌడ్, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్ పాల్గొన్నారు.

'సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి'

ఇందూరు: స్వతంత్ర ఆలోచనలు కలిగిన సర్వాయి పాపన్నగౌడ్‌ను గౌడ యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, శంకర్, ప్రవీన్‌గౌడ్, మహేశ్, గంగాధర్, దత్తు, హన్మాండ్లు, భాస్కర్, గజానన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్‌ను కలిసిన గో సేవా ప్రతినిధులు

నిజామాబాద్ కల్చరల్: వచ్చేనెల 2వ తేదిన బక్రీద్ పండగ ఉండడంతో గోవులను సంరక్షించాలని కోరుతూ నగర పోలీస్ కమీషనర్‌ను గోసేవా ప్రతినిధులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. శుక్రవారం ఉదయం కమీషనరేట్‌లో చట్టవీరుద్ధంగా గో సంతతిని వధించేవారిని వధించకుండా గోవులను సంరక్షించాలని సీపిని కోరారు. ఈ రాజేశ్వర్ గుప్త మాట్లాడుతూ బక్రీద్ పండుగ దృష్ట్యా జిల్లాలో పెద్ద సంఖ్యలో గోవులను, ఎద్దులను, దూడలను వధించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. జిల్లాలో దళారిలను గోజ కటిక వ్యాపారులు తమ స్వార్థ ప్రయోజనాలకోరకు బక్రీద్‌ను దృష్టిలోపెట్టుకుని ముందస్తుగానే జిల్లాలోని వేల సంఖ్యలో గోవులను అక్రమరవాణ చేస్తున్నారని అన్నారు. బక్రీద్‌కు 10 రోజుల ముందు నుంచే రోడ్ల పక్కన అక్రమంగా ఎద్దులను అమ్మే దుకాణాలను నిరోధించడానికి పోలీస్‌శాఖ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోసేవా, గో సంరక్ష విభాగం ప్రముఖ్ రాజేశ్వర్‌గుప్త, విశ్వహిందూ పరిషత్ పిట్లస్వామి, హిందూవాహిణి లక్ష్మణ్, భజరంగదళ్ నాని, బీజేపీ స్వామి యాదవ్, అంతిరెడ్డి దేవా, బీజేవైఎం న్యాలం రాజు, చంద్రశేఖర్, సేవాభారతి శ్రీహరి, భారత స్వాభిమాన్ మురళీధర్ ఆర్య, రాజ్ ప్రకాశ్‌ఆర్య తదితరులు పాల్గొన్నారు.

'మున్నూరు కాపు రాయల్ క్లబ్ సేవలు విస్తరింపజేయాలి'

పెద్దబజార్: మున్నూరు కాపు రాయల్ క్లబ్ సేవలను విస్తరింప జేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఉప్పు సంతోష్ అన్నారు. శుక్రవారం నగరంలోని వినాయక్ నగర్‌లో గల ప్రశాంత్ హోం కమ్యూనిటీ హాల్ మున్నూరు కాపు రాయల్ క్లబ్ తెలంగాణ, నిజామాబాద్ జోన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల చైర్మన్‌ల ప్రమాణ స్వీకార కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు రాయల్ క్లబ్ వ్యవస్థాపక చైర్మన్ జ నార్థన్ అధ్యక్షత వహించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉమ్మడి జిల్లా జోన్ చైర్మన్‌గా సిర్నపల్లి మధుసూధన్ (కామారెడ్డి), జిల్లా చైర్మన్‌గా బూస దయాకర్ (నిజామాబాద్), జిల్లా చైర్మన్‌గా గాండ్ల లింగంలతో పాటు వైస్ చైర్మన్‌గా బొబ్బిలి కిషన్ (నిజామాబాద్) నియోజకవర్గం, గందె గోవింద్ (నిజామాబాద్ అర్బన్), ఆర్మూర్ శ్రవణ్ కుమార్ (నిజామాబాద్ రూరల్)లు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్యపటేల్, ధర్మేందర్, చింతల రాజేశ్‌తో పాటు మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఎస్ఐ విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు

నిజామాబాద్ అర్బన్: మీజిల్స్, రుబెల్లా టీకాలపై నగరంలోని సీఎస్ఐ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ప్రతీ ఒక్కరు ఈ టీకాలను వేయించుకోవాలని చంద్రశేఖర్ కాలనీ పీహెచ్‌సీ ఇన్‌చార్జి సుశీల ఆధ్వర్యంలో సూచించారు.

డీఈవో కార్యాలయాన్ని ముట్టడించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

నిజామాబాద్ అర్బన్: తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు శుక్ర వారం జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట 23 రోజులుగా రిలే దీక్షలు చేస్తు న్న తమ సమస్యలను ప్ర భుత్వం పరిష్కరించడం లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. వేలాది మంది మధ్యాహ్న భోజన నిర్వహకులు ఎన్నో సమస్య లు ఎదుర్కొంటున్నారని, బిల్లులు సకాలంలో రాక కా ర్మి కులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. మా ర్కెట్‌లో గుడ్డు రూ.5లకు దొరుకుతుం దని దానివల్ల ఏజెన్సీలకు ఇచ్చే స్లాబ్‌రేట్ సరి పోవడం లేదన్నారు. ప్ర స్తుతం పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. వారానికి గుడ్లకు కేవలం 12 రూపాయలు ఇస్తుందని, మూడు సార్లు గుడ్డు పెట్టడం ఎలా సాధ్యమని ఆయన అన్నారు. కార్మికులకు ఇచ్చే స్లా బ్ రేటును ప్రభుత్వం నామమాత్రంగా పెంచుతుందని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేద న్నారు. 23 రోజులుగా రిలేదీక్షలు చేస్తున్న ప్ర భుత్వం స్పందించడం లేదని ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు. తొలగించిన ఏజెన్సీలను తిరిగి పనిలోకి తీసు కోవాలని, వంట పాత్రలు సమకూర్చాలన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టరేట్ నుంచి మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ర్యాలీగా డీఈవో కార్యాలయానికి వందలాది మంది వచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చక్రపాణి, భారతి, నూర్జహాన్, వెంకటేష్, కొండ గంగాధర్ పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న కార్మికులు

కొనసాగుతున్న తపాలా సిబ్బంది సమ్మె

ధర్పల్లి: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ తపాలా ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. శుక్రవారం తపాలా ఉద్యోగుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెతో ఖాతాదారులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. 8 గంటల విధులతో పాటు పెన్షన్ విధానం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ సమ్మెబాట పట్టారు. శుక్రవారం సమ్మెపై యూనియన్ నాయకులతో అధికారులు చర్చించాల్సి ఉండగా అధికారులు అందుబాటులో లేక పోవడంతో వాయిదా పడినట్లు వారు చెప్పారు. ఈ సమ్మెలో నరహరి, అశోక్‌గౌడ్, సంతోష్, అనిల్‌రెడ్డి, దిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి అడవులను రక్షిస్తాం..



వీరేశం, అటవీ శాఖ అధికారి, సిరికొండ

ఆంధ్రజ్యోతి: సిరికొండ అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఉన్న అడవుల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: సిరికొండ మండలంలో అడవులు అధికంగా ఉన్నాయనే దానితో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గత ఏడాది రేంజీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. రేంజ్‌లో గల 15వేల 510 హెక్టర్ల అడవుల్లో బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి కాపాడుతాం. బేస్ క్యాంపు టీంను, ఒక స్ట్రైకింగ్ ఫోర్స్ టీం ఏర్పాటుకు అనుమతి కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం.

ఆంధ్రజ్యోతి: బేస్ క్యాంపు అంటే ఏమిటి? ఒక టీంలో ఎంతమంది సభ్యులు ఉంటారు?

అధికారి: బేస్ క్యాంపు టీంలో ఐదుగురు సభ్యులు ఉంటారు. టీమ్ సభ్యులు పరిస్థితులను బట్టి స్థలాన్ని మారుస్తూ ఉం టారు. వారు అడవిలోనే ఉంటారు.

ఆంధ్రజ్యోతి: సిరికొండ రేంజ్‌లో ఎన్ని సెక్షన్‌లు, ఎన్ని బీట్‌లు ఉన్నాయి. తగినంత మంది సిబ్బంది ఉన్నారా?

అధికారి: సిరికొండ రేంజ్‌లో రావుట్ల, పందిమడుగు,సిరికొండ, తూంపల్లి సెక్షన్‌లు ఉన్నాయి. సిరికొండ,పందిమడుగు సెక్షన్‌లో ఇద్దరు సెక్షన్ అధికారులు మాత్రమే పని చేస్తున్నారు. తూంపల్లిలో డిప్యూటీ రేంజ్ అధికారి పోస్టు, రావుట్ల సెక్షన్ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఎన్ని బీట్‌లు ఉన్నాయి. అందులో పని చేస్తున్నవారు ఎంతమంది, ఖాళీలు ఎన్ని ఉన్నాయి?

అధికారి: నాలుగు సెక్షన్‌లో 20 బీట్‌లు ఉన్నాయి. ఇందులో ఏడగురు బీట్ అధికారులు మాత్రమే పని చేస్తున్నారు. 13 బీట్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

- సిరికొండ

'రాజకీయ శిక్షణను సద్వినియోగించుకోవాలి'

డిచ్‌పల్లి: ఈ నెల 19, 20న ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరుగుతాయని ఈ శిక్షణ తరగతులను ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పార్టీ అధ్యక్షులు మామిడాల వెంకట్ కోరారు. శుక్ర వారం ఆయన ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కార్మికుల హక్కుల సాధన కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షుడు కిషన్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో జోరుగా ఎంఆర్ వ్యాక్సినేషన్

నిజామాబాద్ రూరల్: చిన్నారులకు మీజిల్స్, రూబెల్లా వ్యాధులు రాకుండా ప్రభుత్వం ముందస్తుగా ఇస్తున్న ఎంఆర్ వాక్సిన్‌లు రూరల్ మండలంలో జోరుగు సాగుతున్నాయి. మండలంలోని ఖానాపూర్, గుండారం, సారంగపూర్, ముబారక్‌నగర్, గూపన్‌పల్లి, మాధవనగర్, తిర్మన్‌పల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది ఏఎన్‌ఎంలు, రెండో ఎన్‌ఎంలు, ఆశ వాలంటీర్లు టీకాలు వేస్తున్నారు. శుక్రవారం గుండారం, కాలూరు, గ్రామాల తో పాటు ఉప గ్రామ పంచాయతీలైన మహ్మద్‌నగర్, శ్రీనగర్‌లలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీకాలు వేశారు. వీటి అనంతరం ప్రైవేట్ పాఠశాలలు, అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో వాక్సీలు వేయడంతో టీకాలు వేయడం పూర్తవుతుంది. ఈ పంపిణీలో ఏఎన్‌ఎంలు, రెండో ఏఎన్ ఎంలు, ఆశ వాలంటీర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, సాక్షర భారత్ సిబ్బంది పాల్గొంటున్నారు.



గూపన్‌పల్లిలో వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి: రూబెల్లా వ్యాక్సిన్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు సంక్రమించవని తల్లిదండ్రులు ఈ విషయంలో ఎలాంటి అపోహలు ఉన్నా విశ్వసించవద్దని ఇందల్వాయి వైద్యులు డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. రూబెల్లా వ్యాక్సిన్ ద్వారా ప్రాణాంతకమైన తట్టు వ్యాధులు విద్యార్థులకు సంక్రమించ వన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరోజినిదేవీనాయుడు, అధ్యాపకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రూబెల్లా వ్యాక్సిన్‌పై విద్యార్థుల ర్యాలీ

ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో రూబెల్లా వ్యాక్సిన్ విద్యార్థులందరూ వేసుకునే విధంగా వైద్య శాఖ అధికారులు శుక్రవారం ఖి ల్లా డిచ్‌పల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శాఖ సూపర్‌వైజర్ కిషన్ మాట్లాడుతూ రూబెల్లా వ్యాక్సిన్‌ను వేసుకునే విధంగా తల్లిదండ్రుల్లో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ సంక్రమించవని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో మహోన్నత ఆశయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప్‌సింగ్, ఎంపీటీసీ లింబాద్రి, అధ్యాపకులు, అంగన్‌వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి ఎస్సై శ్రీధర్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడారని ఆయన ఉద్యమ సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్‌గౌడ్‌తో పాటు డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్, ఉపసర్పంచ్ కె.నర్సారెడ్డి, ఎంపీటీసీ భోజన్న, సింగిల్ విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు జానాగౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: గౌడ కుల బాంధవుడు ప్రజా పోరాటాల్లో మేమకమైన నాయకుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సిరికొండలో నిర్వహించారు. మండల గౌడ సంఘం పెద్దలు తూంపల్లి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మందపురం నారాగౌడ్, చేపూర్ రాజేందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, రవిగౌడ్ తదితరులు పాపన్నగౌడ్ త్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన జీవిత చరిత్రను వివరించారు.

నేడు స్పాట్ కౌన్సెలింగ్

ధర్పల్లి: మండల కేంద్రంలోగల మోడల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియెట్ సీట్ల కోసం స్పాట్ కౌన్సెలింగ్‌ను శనివారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ శుక్రవారం తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

'మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సద్వినియోగించుకోవాలి'

జక్రాన్‌పల్లి: ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐకేపీ డిచ్‌పల్లి ఏరియా కో ఆర్డినేటర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం జక్రాన్‌పల్లిలో మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ న ర్సారెడ్డి, ఏపీఎం రవీందర్‌రెడ్డి, డీపీఎం మారుతి, ఐకేపీ సిబ్బంది రవి, గంగాధర్, దశరథ్, శ్రీరాం, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక..

మండల కేంద్రంలో శుక్రవారం మండల మహిళా సమాఖ్య నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా గన్న శారద (తొర్లికొండ), ఉపాధ్య క్షురాలిగా పి.లావణ్య (మునిపల్లి), కార్యదర్శిగా నీరజ (బ్రాహ్మణ్‌పల్లి), కోశాధికారిగా రుక్సా నాబేగం (అర్గుల్), సహాయ కార్యదర్శిగా రొడ్డ మంజుల (మనోహరాబాద్) ఎన్నికయ్యారు.

చేపల అమ్మకంపై మల్కాపూర్(ఏ)లో వివాదం

నిజామాబాద్ రూరల్: గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని మల్కాపూర్(ఏ) గ్రామంలో చేపలు పట్టేవారికి, గ్రామస్థులకు మధ్య తీవ్ర వివాదం జరిగింది. శుక్రవారం ఉదయం మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లగా, గ్రామస్తులు అడ్డుకున్నారు. మత్సకార సంఘాల నేతలు, గ్రామ సర్పంచ్ జోక్యం చేసుకుని ఇరు వర్గాల వారిని శాంతపరిచారు.

మునిపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

◆ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: మునిపల్లి గ్రామాభివృద్ధికి ఇదివరకే రూ.28లక్షలు మంజూరు చేశానని ఆ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మునిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ భూపతిరెడ్డి ప్రారంభోత్సవలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాయి సాయన్న, ఎంపీటీసీ బాయి లింబన్న, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎం.సాయిరెడ్డి, మాజీ ఎంపీపీలు కె.అనంత్‌రెడ్డి, కంచెట్టి గంగాధర్, మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ హుస్సేన్, టీఆర్ఎస్ నాయకులు చిన్నసాయిరెడ్డి, కిషన్‌నాయక్, సంతోష్ నాయక్, రాజేందర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

మండలంలోని మునిపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేశారు. ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం లోనే మునిపల్లి గ్రామానికి సుమారు రూ.28లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల సర్పంచ్ బాయి సాయన్న, ఎంపీటీసీ లింబన్న, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎం.సాయిరెడ్డి, మాజీ ఎంపీ పీ కె.అనంత్‌రెడ్డి, గ్రామస్థులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.



కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ

గిరిజన సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్సీ

ధర్పల్లి: గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిజామాబాద్ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుబ్బాక గ్రామ పంచాయతీ పరిధిలో గల సల్ప బండ తండాకు చెందిన యువకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తండా యువకులు బోదియా, స్వామి, గణేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గుండారం శ్మశానవాటిక స్థల పరిశీలన

నిజామాబాద్ రూరల్: గుండారం గ్రామ పంచాయతీ పరిదిలోని దళితులకు చెందిన శ్మశానవాటిక స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. గుండారం గ్రామశివారులో, గుట్టను ఆనుకుని ఉన్న దళితుల శ్మశానవాటిక కబ్జాకు గురైందని గ్రామ దళితులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు గతంలో ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది శుక్రవారం గ్రామ దళితులు, గ్రామ కార్యదర్శి, ఆర్ఐతో కలిసి వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. సర్వేనెం 941లో 8 ఎకరాల స్థలం ఉందని, అందులో 5ఎకరాల స్థలం 8 మంది పేర ఉన్నట్లు తేల్చారు. అందులో ఆరుగురు చనిపోయారని, ఇద్దరు బ్రతికి ఉన్నారని గుర్తించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన విషయాలు, డాక్యుమెంట్లను అధికారులకు సమర్పిస్తామని ఆర్ఐ సంతోష్ తెలిపారు. దాంతో గుండారంలో ఎప్పటి నుంచో వివాదాస్పదంగా ఉన్న దళితుల శ్మశానవాటిక భూ వివాదానికి తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఈ పరిశీలనలో గ్రామ సచివాలయ సిబ్బంది, ఆర్ఐ సంతోష్, గ్రామ దళితులు, స్థల యజమాని ఉన్నారు.

'పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి'

జక్రాన్‌పల్లి: మండలంలో రాబోయే పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ గంగారాం, ఎస్సై శ్రీధర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం జక్రాన్‌పల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వినాయక చవితి, బక్రీద్, విజయదశిమి పండుగలను ప్రజలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచులు నర్సారెడ్డి, శేఖర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్‌ఖాన్, టీఆర్ఎస్ నాయకులు బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

'గణేష్ మండళ్లు పేరు నమోదు చేసుకోవాలి'

ధర్పల్లి: గణేష్ మండపానికి చెందిన పేరును తప్పకుండా ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు చేసుకోవాలని గణేష్ మండళ్ల నిర్వాహకులకు ధర్పల్లి సీఐ రాజేష్ సూచించారు. శుక్రవారం ధర్పల్లి సర్కిల్ కార్యాలయంలో తీజ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సర్కిల్ పరిధిలోగల ధర్పల్లి, సిరికొండ మండలాల్లో గణేష్ మండళ్లకు సంబంధించిన పేర్లను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం నిమజ్జనానికి సంబంధించి ఊర చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి, సిరికొండ సీఐలు సురేష్, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు సిరికొండ విద్యార్థులు

సిరికొండ: ఈ నెల 19 నుంచి 21 వరకు వరంగల్ జిల్లా వర్ధన్నపేట్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు సిరికొండకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ నెల 13,14 తేదీల్లో సుద్దపల్లిలో నిర్వయించిన ఎంపిక పోటీల్లో సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఆర్.అలేఖ్య, డి.సౌజిత్, కె.పూజిత్ అత్యుత్తమ ప్రతిభ చూపించిన మా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యైన విద్యార్థులను సత్యశోధక్ ఎడ్యూకేషన్ అధ్యక్షుడు నర్సయ్య అభినందించారు

..తొర్లికొండ విద్యార్థులు

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పీఈటీ సుజాత తెలిపారు. అండర్16 విభాగంలో బి.బాలాజీ, బి.తరుణ్, కె.మహేష్, జి.కావేరి, ఆర్.కార్తిక్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. వరంగల్ జిల్లాలోని వర్దన్నపేటలో ఈనెల 19 నుంచి 21 వరకు జరిగే పోటీలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన ఐదుగురు విద్యార్థులను సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ రాజశేఖర్, ఉప సర్పంచ్ భాస్కర్, వీడీసీ సభ్యులు అభినందించారు.

పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడికి సన్మానం

సిరికొండ: పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీమన్‌పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌ను పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.

'కల్తీ కల్లుకు దూరంగా ఉండాలి'

రుద్రూరు: కల్తీకల్లు బానిసైన వారు దూరంగా ఉండాలని జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాణంపల్లి గ్రామపంచాయతీ పరిధి అయిన సులేమాన్ ఫారం కల్లుదుకాణంపై దాడులు నిర్వహించారు. కల్తీకల్లు శాంపిళ్లను సేకరించి పరిశీలించారు. కల్తీకల్లును విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కల్తీకల్లుకు దూరంగా ఉండి ఆరోగాన్ని కాపాడుకోవాలన్నారు. కల్తీకల్లుకు బానిసైన వారు మతి స్థిమితం కోల్పోయి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం కల్తీ లేని కల్లు రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తు ందన్నారు. ఎవరైనా కల్తీ సారాతయారు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

ఇంటర్వ్యూ

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు



వినయ్‌సాగర్, ఎంపీడీవో, రెంజల్

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు? ఎలాంటిచర్యలు చేపడుతున్నారు?

ఎంపీడీవో: గ్రామాల్లో పారిశుధ్య సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. పంచాయతీ కార్యదర్శులతో పారిశుధ్య చర్యలు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామాలలో ఇంటిపన్ను వసూళ్లపై ఏలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎంపీడీవో: ఇంటిపన్ను వసూళ్ల కోసం ప్రతి గ్రామంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఇంటిపన్ను, నీటి కుళాయిపన్ను వసూలు చేస్తున్నాం. అందరు సహకరించి సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలి.

ఆంధ్రజ్యోతి: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తయిందా?

ఎంపీడీవో: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కందకుర్తి గ్రామంలో పూర్తయింది. మిగతా గ్రామాలు లక్ష్యానికి చేరువలో ఉన్నాయి. -రెంజల్

బైపాస్.. భయానకం

జర దేఖో..

- గుంతలమయంగా బైపాస్ మార్గం
- ఆదమరిస్తే ప్రాణాలు వదులుకోవాల్సిందే..
- చలనం లేని రోడ్లు, భవనాల శాఖ...



మోకాళ్లలోతు గుంతలతో బైపాస్‌మార్గం ఇలా..

బోధన్: బోధన్ బైపాస్‌మార్గం నరకానికి నకలు అని చెప్పుకోవచ్చు. ఈ మార్గం గుండా ఆదమరిచి వాహనాలపై వెళ్తే ప్రాణాలను వదులుకోవాల్సి వస్తుంది. బోధన్ పట్టణ శివారులోని ఆచన్‌పల్లి నుంచి నాగన్‌పల్లి వరకు బైపాస్‌మార్గం దుస్థితి దయనీయంగా మారిన రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించడం లేదు. సంవత్సరాల తరబడి ఆచన్‌పల్లి బైపాస్‌మార్గం అడుగడుగునా మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడటంతో వాహనదారులు రాక పోకలు సాగించలేని పరిస్థితులలో ఉన్నప్పటికీ అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదు.

బైపాస్‌మార్గం ఉండీ లేనట్టే..

పట్టణాల్లోకి భారీ వాహనాలు రాకుండా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ఈ బైపాస్ మార్గాలు తోడ్పడతాయి. కానీ బోధన్‌లోని బైపాస్‌మార్గం ఇందుకు విభిన్నంగా ఉంది. పేరుకు బైపాస్ మార్గం అయినప్పటికీ ఈ మార్గం గుండా ద్విచక్రవాహనం మొదలుకుని భారీ వాహనం వరకు ఏ వాహనం వచ్చి వెళ్లే పరిస్థితులు లేవు. ఆచన్‌పల్లి నుంచి నాగన్‌పల్లి వరకు సుమారు 3 కిలో మీటర్లపైనే అడుగడుగునా గుంతలమయమైన రహదారితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆచన్‌పల్లి నుంచి నాగన్‌పల్లి వరకు బైపాస్‌మార్గం అడుగడుగునా గుంతలమ యంగా మారడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పాటు వాహనాలు బోల్తాకొట్టి అమాయకుల ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరయ్యాయంటూ నాలుగేళ్లుగా కాలం వెల్లదీస్తు వస్తు న్నారు. విస్తరణ జరుగుతుందో లేదో కాని ప్రజల ప్రాణాలు మాత్రం పోవడం ఖాయం.

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్, ఎన్ఎంఆర్ కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్మికులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీంతో కుటుంబ పోషణభారంగా మారుతుందని వేతనాలు సమయానికి రాకపోవడంతో అప్పులు తెచ్చి కాలం వెల్లదీయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్, సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రాలు అందజేసి సమస్యను వివరించారు. ఐఎఫ్‌టీయూ జిల్లాకార్యదర్శి బి.మల్లేష్, నాయకులు శంకర్, పోశెట్టి, గంగారాం, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

'ఒడ్డెర కులస్తులను బీసీ జాబితాలో చేర్చాలి'

నవీపేట: రాష్ట్రంలో గుర్తింపు లేని ఒడ్డెర కులస్తులను బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ శుక్రవారం సంఘం రాష్ట్రకమిటీ నాయకులు హైదరాబాద్‌లోని బీసీకమిషన్ కార్యాలయంలో చైర్మన్ బీఎస్.రాములుతో పాటు సభ్యులు వకులభరణం కృష్ణమోహన్, శంకర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఒడ్డెర కులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పవర్‌కైలాస్ మాట్లాడుతూ సంచార జాతులకు చెందిన ఒడ్డెర కులస్తులు రాష్ట్రంలో సుమారు 10వేల మంది వరకు ఉన్నారని ఇప్పటికీ ఈ కులానికి గుర్తింపు రాలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఒడ్డెర కులస్తులను బీసీ ఏజాబితాలో చేర్చాలని ఆయన కోరారు. రాష్ట్రప్రధానకార్యదర్శి శరత్‌జాదవ్, వెంకట్‌నారాయణ, నరేందర్, సంతోష్, వీరస్వామి, ధనుష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

గోవధను నిషేధించాలంటూ.. హిందూ సంఘాల ధర్నా

బోధన్: బోధన్ పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం హిందు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. రానున్న బక్రీద్ పండుగ దృష్ట్యా గోవధ జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. గోవధ నిషేధ చట్టం ఉన్న గోవధ విచ్చలవిడిగా జరుగుతుందని గోవధ నిషేధానికి కృషి చేయాలన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. రామరాజు, ప్రభాకర్, ప్రదీప్‌గుప్త పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల నిర్మాణాల పరిశీలన

ఎడపల్లి: మండలంలోని ఠాణాకలాన్, కుర్నాపల్లి, పాఠశాలకు మంజూరైన అదనపు గదుల నిర్మాణ పనులను శుక్రవారం రాజీవ్‌విద్యమిషన్ ఈఈ శంకరయ్య పరిశీలించారు. గదుల నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ పనులపై ఇంజనీర్ అధికారి పర్యవేక్షణ జరుపుతూ తమకు సమాచారం ఇవ్వాలని ఏఈని ఆదేశించారు. ఏఈ అక్తర్, ప్రధానోపాధ్యాయులు సుశీల్‌కుమార్, శోభారాణి, వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ భూపతిపాల్గొన్నారు.

మధుమలాంచ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా లత

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని మధుమలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కె.లత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'భవన నిర్మాణ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి'

కోటగిరి: భవన నిర్మాణకార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్‌రావు డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం భవన నిర్మాణకార్మికుల జిల్లాస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగాధర్‌రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరిన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయుసీ జిల్లాప్రధాన కార్యదర్శిసోమయ్య, బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న దృశ్యం

బోధన్‌టౌన్: స్నేహన్ని మరణం వీడస్తుంది.. కానీ స్నేహితుడు మరణించిన తన జ్ఞాపకాలు, చిలిపి పనులు ఇంకా స్నేహితుల మదిలో పదిలంగా ఉంటాయని చాటారు బోధన్ పట్టణానికి చెందిన నిఖిల్ మిత్రులు.. నిఖిల్ రోడ్డుప్రమాదంలో మే 8వ తేదీన మృతి చెందాడు. నిఖిల్ 27వ జయంతిని పురస్కరించుకుని తన స్నేహితులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ టెకిడిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్య జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్లరవీందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్‌యాదవ్, శ్రీహరి, వాసు, శంకర్, కార్తీక్, శంకర్ పాల్గొన్నారు.

'రోడ్డున పడ్డ నిజాంషుగర్స్ కార్మికుల సంగతి ఏమిటీ? '

వర్ని: ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవితలు రోజుకో ఉద్యోగం మాటతో తెలంగాణ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని వారు ఇచ్చే రోజుకో ఉద్యోగం దేవుడెరుగని ప్రభుత్వ వైఫల్యంతో ఉద్యోగాల ఆశతో నిరాశకు గురవుతున్నారని మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ విమర్శించారు. వర్ని మండల కేం ద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని మూసివేయించి 230మంది కార్మికుల పొట్టకొట్టారని దుయ్యబట్టారు. శనివారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మే ళాకు కేంద్రకార్మికశాఖ మంత్రి బండారుదత్తాత్రేయ హాజరుకానున్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీజేపీ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లెన్స్‌స్టోరీ

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేసేదెప్పుడో?



ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని అనీసా నగర్ ప్రాంతంలో బోధన్- నిజామాబాద్ ప్రధాన రహదారి పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ కంచె లేకుండా ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అనుకోకుండా అదుపు తప్పి భారీ వాహనాలు ఢీకొడితే పెనుప్రమాదం జరిగే అవకాశముంది. అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

'శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి'

వర్ని: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రుద్రూరు సీఐ శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సోదరభావంతో పండుగలు జరుపుకోవాలన్నారు. ఎస్సై అంజయ్య, ఉపతహసీల్దార్ ముజీబ్, ఆర్ఐ. తదితరులు ఉన్నారు.

ఘనంగా పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

బోధన్: బోధన్ మండలంలోని సాలూర, పట్టణంలో గౌడ సంఘం, కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పి. గంగాధర్ గౌడ్, సాలూర సొసైటీ చైర్మన్ రాజేశ్వర్, మాజీ ఎంపీపీ గోవింద్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు స్వామిగౌడ్ పాల్గొన్నారు.

కోటగిరిలో..

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలో గీత పారి శ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి వేడుకలను ని ర్వహించారు. గౌడసంఘం నాయకులు బాలాగౌడ్, శంకర్‌గౌడ్, భూమాగౌడ్, విఠల్‌గౌడ్‌పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను స్థానిక గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గౌడ సంఘం నేతలు నర్సయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, ఎల్లాగౌడ్, ప్రహ్లాద్‌గౌడ్, రమణాగౌడ్, నట్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

కందకుర్తిలో చెక్‌పోస్టు ఏర్పాటు

రెంజల్: మండలంలోని కందకుర్తి గ్రామంలో తెలంగాణ సరిహద్దులో పోలీసు ఆఫ్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. బక్రీద్ పండుగ, వినాయక చవితి పండుగలను దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్ర నుంచి ఆవులు సంతలో అమ్మకానికి రాకుండా తనిఖీల నేపథ్యంలో ఈ చెక్‌పోస్టును ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.ఈ చెక్‌పోస్టు దుర్గామాత ఉత్సవాల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.

'బడాపహాడ్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి'

వర్ని: మండలంలోని బడాపహాడ్ పరిసర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. వర్ని నుంచి పైడిమల్, సిద్దాపూర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం ఒక్క బస్సు మాత్రమే నడుస్తుండటంతో విద్యార్థులకు ఏ మాత్రం సరిపోవడం లేద న్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు, కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన మేయర్

ఇందూరు: ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో కాలనీవాసుల విద్యుత్ కష్టాలు తీరనున్నాయని నగర మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం అన్నారు. శుక్రవారం 15వ డివిజన్ పరిధిలోని యాదగిరి భాగ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కాలనీల్లో తరచూ విద్యుత్ సరఫరాలేక ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారని తెలిపారు. కరెంట్ సరఫరాలో అంతరాయాన్ని అధిగమించేందుకు విద్యుత్ అదికారులతో చర్చించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి సంఘం నాయకులు, విద్యుత్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంబాబు యాదవ్

'రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి పాటుపడుతోంది'

ఇందూరు: రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి పాటుపడుతోందని టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ అన్నారు. శుక్రవారం నగర శివారులోని శ్రావ్య గార్డెన్‌లో టీఆర్ఎస్‌కేవీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ బీడీ కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్మిక వర్గ పక్షపాతిగా బీడీ కార్మికులకు నెలకు రూ. వెయ్యి అందజేస్తున్నారన్నారు. వీఏవోలకు 3 వేలు, ఆశవర్కర్‌లకు 6వేలు, తదితర వర్గాలకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. టీఆర్ఎస్‌కేవీని నియోజకవర్గం మండల గ్రామస్థాయి వరకు కమిటీలు వేసి బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మీ, భారతి, లక్ష్మణ్, శ్రీను, నారాయణ, చిలుక రాజు, స్వప్న, శ్యాం, సన్ని తదితరులు పాల్గొన్నారు.


అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ



జర దేఖో..

ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్స్

పూసలగల్లిలో సమస్యల తిష్ఠ

◆ అస్తవ్యస్తంగా డ్రైనేజీ ◆ మరమ్మతులకు నోచుకోని వైనం

పెద్దబజార్: నగరంలోని 12వ డివిజన్ పూసలగల్లి కాలనీలో సమస్యలు తిష్ఠ వేశాయి. 35ఏళ్లుగా మురుగు కాలువలను నిర్మించక పోవడంతో పాత డ్రైనేజీలు పూర్తిగా చెడిపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరి ఇళ్లలోకి వస్తుంది. దీంతో దోమల వ్యాప్తి పెరిగిపోవడంతో కాలనీ వాసులు రోగాలకు గురవుతున్నారు. వీధి దీపాలు లేక పోవడంతో రాత్రి సమయంలో మహిళలు బయటకు రావాలంటే జంకుతున్నారు. అన్ని సమస్యలున్నా తమ కాలనీకి ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి రావడంలేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రెండుసార్లు రోడ్లు వేశారే తప్ప డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంలేదని వారు విమర్శిస్తున్నారు. మురికి కాలువలు లేకున్నప్పటికీ అండర్ గ్రౌండ్ చేసి కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయడంలో చూపిన శ్రద్ధ ఇంటి పక్కనే డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయడంలో అధికారులు చూపడం లేదన్నారు. సమస్య పరిష్కరించాలని పూసలగల్లిలో మ్యాన్‌హోల్స్, నల్ల బొందలు ఉండటం వల్ల పాదచారులకు, వాహన దారులకు ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేక పోవడం వల్ల మ్యాన్‌హోల్స్‌లో పడే ప్రమాదం ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మున్సిపల్ నుంచి నిధులు రావడం లేదు..



12వ డివిజన్‌లో ఇప్పటి వరకు నిధులు ఇవ్వక వీధి దీపాలు, డ్రైనేజీలు, రోడ్లు మరమ్మతులు కాలేవు. రూ.10లక్షలతో కల్వర్టు నిర్మాణం జరుగుతుంది. మూడు సంవత్సరాలు గడిచినా మా డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదు. నిధులు రాలేవు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలి.

- కేశ మహేష్, కార్పొరేటర్

సింగూరు ప్రాజెక్టు నీటి విడుదలపై జిల్లా మంత్రి స్పందించాలి

● సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ డిమాండ్

పెద్దబజార్: సింగూరు ప్రాజెక్టు నీటి విడుదలపై జిల్లా మంత్రి స్పందించాలని సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ వామపక్షాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని కోటగల్లిలోగల ఎన్ఆర్ భవన్‌లో వామపక్షాల ప్రతినిధులు సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఆకుల పాపయ్య మాట్లాడుతూ సింగూరు నీరు ఇందూరు హక్కు అని ప్రాజెక్టు నుంచి 10 టీఎంసీల నీటిని నిజాంసాగర్‌కు విడుదల చేయాలన్నారు. జిల్లా మంత్రి టీడీపీ పార్టీలో ఉన్నప్పుడు సింగూరు నీటి కొరకు కలెక్టర్ ఎదుట అప్పటి జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు నిరసనలు, దీక్షలు చేశారని టీఆర్ఎస్‌లో చేరిన తర్వాత మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కేసీఆర్‌ను సింగూరు ప్రాజెక్టు గురించి అడిగే హక్కు లేదా అని వారు విమర్శించారు. పంటలు ఎండిపోతే తానే స్వయంగా వెళ్లి గేట్లు తెరిపించి నీటి విడుదల చేయిచ్చని పోచారంను వామపక్ష ప్రతినిధులు డిమాండ్ చేశారు. కలెక్టర్‌గా పని చేసిన యోగితారాణా 5 టీఎంసీల నీటి విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారన్నారు. ఆచరణలో అమలు లేదన్నారు. భవిష్యత్తులో ఐక్యంగా సింగూరు నీటి విడుదల కోసం అన్ని వామపక్షాలు కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సదస్సులో వేల్పూర్ భూమయ్య, కంజర్ భూమయ్య, నాయక్వాడి నర్సయ్య, సిర్పలింగం, వెంకటేశ్వర్లు, ఎల్‌బీ రవి, మోహన్, సాయిలు, దిగంబర్, సత్యం, బుచ్చన్న, గంగాధర్, మురళి, సరిత, వాక్షపక్షాల నాయకులు పాల్గొన్నారు.

ఎంబీసీ పరిధిలోని వర్గాల జాబితాను ప్రకటించాలి

◆ ఎంబీసీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దండి వెంకట్

ఖిల్లా: అత్యంత వెనుకబడిన వర్గాల పరిధిలోకి వచ్చే కులాల జాబితాను వెంటనే ప్రకటించాలని ఎంబీసీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దండివెంకట్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆర్‌అండ్‌బి అథితిగృహంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ ప్రమేయం లేకుండా సబ్సీడీతో కూడిన నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి దానిని నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు. కోర్పొరేషన్ ప్రారంభమై 8నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు 1000కోట్లు విడుదల కాలేదన్నారు. రాబోవు ఎన్నికల్లో అత్యంత వెనుకబడిన కులాల(ఎంబీసీ) నిష్పత్తి ప్రకారం, జనాభా ప్రాతిపదకన ఎన్నికల్లో ఏబీసీడిలుగా వర్గీకరించాలని పేర్కొన్నారు. ఇటీవల ఎంబీసీ కులాల వారిపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీసీ కులాల సర్వేను ఎన్నికల ముందు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 15న జిల్లా సదస్సు నిర్వహించనున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంబీసీ నాయకులు శ్యాంబాబు, సత్యనారాయణ, గోపి, సుభాష్, అనిల్‌కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

'రోహిత్‌ను కేంద్ర ప్రభుత్వం మరోసారి హత్య చేసింది'



ధర్నాచేస్తున్న హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రతినిధులు

ఇందూరు: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేములను కేంద్ర ప్రభుత్వం మరోసారి హత్య చేసిందని ప్రజా సంగాల నాయకులు ఆరోపించారు. శుక్రవారం మానవ హక్కుల వేదిక, పీడీఎస్‌యూ, పీవైఎల్ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రోహిత్‌వేముల ఆత్మహత్యపై వేసిన ఏకే రూపనేవాలా కమిటీ నివేదికకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. నగరంలోని పూలాంగ్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా మానవ హక్కులవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీలో నివేదిక తీవ్ర అభ్యంతరకరంగా ఉందని తెలిపారు. హెచ్‌సీయూ వీసీ అప్పారావు, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయలను తప్పించేలా నివేదిక ఇచ్చారన్నారు. కేంద్ర కనుసన్నల్లోనే నివేదిక రూపొందించబడిందని రూపొందించబడిందని ఆరోపించారు. రోహిత్ కులాన్ని ఊటంకించడం తమ పరిధిలోని కాదని దాటవేయడం సిగ్గుచేటన్నారు. మేధావులు ప్రజాసంఘాలు మరోపోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై.కృష్ణగోపాల్‌రావు, ప్రతినిధులు ఆకుల పాపయ్య, ఎల్‌బీ రవికుమార్, అన్వేష్, సరిత, సౌందర్య, మోహన్, గంగాధర్, మురళి, శివకుమార్, రాంమోహన్‌రావ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నిక

నిజామాబాద్ అర్బన్: బీసీ విద్యార్థి సంఘం జిల్లా నూతన కమిటీని శుక్రవారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరాల సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో కేర్ కళాశాలలో నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్.గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ద్యాగ శేఖర్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, గజానంద్, అధికార ప్రతినిధులుగా విఠల్, ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా మధు, కోశాధికారిగా భగత్‌గౌడ్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, నాయకులు భాస్కర్, దత్తు, కొయ్యాడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు డీఎస్, ఆకుల లలితలకు సన్మానం


సమావేశంలో మాట్లాడుతున్న మున్నూరు కాపు సంఘు ప్రతినిధులు

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఆకుల లలితలకు ఆత్మీయ సన్మానం చేయనున్నట్లు మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి దారం సాయిలు తెలిపారు. శుక్రవారం ప్రగతినగర్ మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన డీఎస్‌కు మున్నూరుకాపు సంఘం పక్షాన సన్మానం చేస్తున్నామని అదేవిధంగా ఎమ్మెల్సీ ఆకుల లలితకు సన్మానించనున్నట్లు వారు తెలిపారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా ఉన్న డీఎస్ జిల్లాలో మున్నూరుకాపు సంఘాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ ఆకుల సుజాత హాజరవుతున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్య దర్శులు బంటు రాజయ్య, బంటు బాలవర్తి, పట్టణ మున్నూరు కాపు సంఘం నాయకులు రామర్తి గంగాధర్, చింతకాయల మల్లయ్య, నాగన్న, బంటు బలరాం, శరత్ పాల్గొన్నారు.

కిరోసిన్ పోసుకొని యువతి ఆత్మహత్య


దివ్య(ఫైల్)

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన అశోక్, అరుణ దంపతుల కూతురు దివ్య(18) శుక్రవారం రాత్రి ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దివ్య తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో బ్యూటీషియన్‌గా శిక్షణ పొందుతోంది. దివ్య తల్లి బాలసధన్‌లో ఆయాగా పనిచేస్తోంది. ముగ్గురు ఆడపిల్లల్లో దివ్య చివరి సంతానం. రాత్రి 9 గంటలకు తల్లిదండ్రులు ఇంటికొచ్చేసరికి దివ్య పూర్తిగా కాలిపోయి ఉంది. మూడో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.